

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

# నిజం గెలవాలి






# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

ఓటమి భయంతో నన్ను జైలు గోడల మధ్య బంధించి ప్రజలకి దూరం చేశామనుకుంటున్నారు. నేను మీ మధ్య తిరుగుతూ ఉండకపోవచ్చు. కానీ అభివృద్ధి రూపంలో ప్రతీచోటా కనిపిస్తూనే ఉంటాను. సంక్షేమం పేరు వినిపించిన ప్రతీసారి నేను గుర్తుకొస్తూనే ఉంటాను. ప్రజల్నించి ఒక్క రోజు కాదు కదా!, నన్ను దూరం చేయలేరు. కుట్రలతో నాపై అవినీతి ముద్ర వేయాలని ప్రయత్నించారు. కానీ.. నేను నమ్మిన విలువలు, విశ్వసనీయతని ఎన్నడూ చెరిపేయలేరు. ఈ చీకట్లు తాత్కాలికమే. - చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


ఎంత కష్టమైనా సరే నిజాయితీని వీడొద్దు
నాన్నగారు మాకు చెప్పిందదే: నారా భువనేశ్వరి 2

జగన్ అసమర్థుడు అనేది కొడాలి నానీ అభిప్రాయమా: బుద్దా వెంకన్న 5

రెట్టించిన ఉత్సాహంతో చంద్రబాబు మళ్లీ సీఎం అవుతారు: మురళీమోహన్ 6




## ఈ పోరాటం నాదే కాదు..

# ప్రజలందరిదీ!

### ఎన్ని కష్టాలు వచ్చినా అడుగు ముందుకేనన్న భువనేశ్వరి

### నిజం గెలవాలి సభలో ఉద్వేగభరిత ప్రసంగం

- రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా?
- హింసా రాజకీయాలు, అత్యాచారాలు, గంజాయి తప్ప అభివృద్ధి లేదు
- 'నిజం గెలవాలి.. నిజమే గెలవాలి అని చెప్పేందుకే నేను వచ్చా
- బ్రిటీష్ వాళ్లతో పోరాడినట్లు ఈ ప్రభుత్వంతో పోరాడాల్సి వస్తోంది
- చంద్రబాబుపై కేసులు పెట్టడం తప్ప.. అభివృద్ధిపై ఈ ప్రభుత్వం ధ్యాస పెట్టడం లేదు
- జైల్లో పెట్టింది చంద్రబాబును కాదు..రాష్ట్ర అభివృద్ధిని, న్యాయాన్ని
- ఎన్టీఆర్ నేర్పించిన తెలుగు పౌరుషంతో ప్రభుత్వంపై పోరాడుదాం
- చంద్రబాబు కష్టాన్ని గుర్తుంచుకున్న ప్రజలందరికీ పాదాభివందనం

నిజం గెలవాలనేది ఒక పోరాటం... ఈ పోరాటం నా ఒక్కదానిదే కాదు.. ప్రజలందరిదీ అని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై పోరాటంలో భాగంగా తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని అగరాలలో బుధవారం రాత్రి జరిగిన నిజం గెలవాలి సభలో మాట్లాడుతూ ప్రభుత్వంపై భువనేశ్వరి నిప్పులు చెరిగారు. తనలోని ఆవేదన, బాధను ప్రసంగంలో వెలిబుచ్చుతూ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు.

2

## కార్యకర్తల మృతి చంద్రబాబును కలిచివేసింది

### ప్రతి బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: నారా భువనేశ్వరి

- చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక గుండెపగిలి మరణించిన వారి కుటుంబాలకు పరామర్శ
- ప్రవీణ్ రెడ్డి, చిన్నబ్బ కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున ఆర్థికసాయం

3





జగన్ చేసిన సామాజిక ద్రోహంపై నేడు తెదేపా

## కరపత్రం విడుదల

అమరావతి, చైతన్యరథం: సామాజిక న్యాయానికి శిలువ వేసి.. బడుగు బలహీన వర్గాలకు తీరని ద్రోహం చేసిన జగన్‌రెడ్డి పార్టీ తగుదనమ్మా అంటూ సామాజిక సాధికారిత బస్సు యాత్రను ఈరోజు నుండి ప్రారంభిస్తోంది. ఈ నేపథ్యంలో పేదల గొంతు కోస్తున్న పెత్తందారు జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఏవిధంగా అన్యాయం చేశాడో తెలుపుతూ తెలుగుదేశం పార్టీ కరపత్రం రూపొందించింది. ఆ కరపత్రాన్ని గురువారం ఉదయం మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, నక్కా ఆనందబాబు, కొల్లు రవీంద్ర, బొండా ఉమా మహేశ్వరరావు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఆవిష్కరి స్తారు. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయం లోనే జగన్‌రెడ్డి చేస్తున్న సామాజిక అన్యాయంపై ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

## సామాజిక న్యాయానికి పూర్తిగా ద్రోహం చేసి రోడ్డెక్కుతున్న జగన్ పార్టీ

### యాత్ర చేయటానికి జగన్‌కు అర్హత ఉందా అని ప్రశ్నించిన ఆనంద్‌బాబు

5

- అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెనలే సామాజిక సాధికారత అంటే ఎలా
- జగన్ పాలనలో ఐదుగురు దళిత మంత్రులు, 27 మంది దళిత ఎమ్మెల్యేలున్నా ఆ వర్గాలకు ప్రయోజనం శూన్యం
- చంద్రబాబు దళితుల కోసం తెచ్చిన 27 పథకాలు అమలు కావడంలేదని ఏ నాయకుడైనా సీఎంకు తెలిపారా?





# ఈ పోరాటం నాదే కాదు.. ప్రజలందరిదీ!

## ఎన్ని కష్టాలు వచ్చినా అడుగు ముందుకేనన్న భువనేశ్వరి

## నిజం గెలవాలి సభలో ఉద్వేగభరిత ప్రసంగం

చంద్రగిరి: నిజం గెలవాలనేది ఒక పోరాటం... ఈ పోరాటం నా ఒక్కదానిదే కాదు.. ప్రజలందరిదీ అని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై పోరాటంలో భాగంగా తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని అగరాలలో బుధవారం రాత్రి జరిగిన నిజం గెలవాలి సభలో మాట్లాడుతూ ప్రభుత్వంపై భువనేశ్వరి నిప్పులు చెరిగారు. తనలోని ఆవేదన, బాధను ప్రసంగంలో వెలిబుచ్చుతూ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో హింసా రాజకీయాలు, అత్యాచారాలు, గంజాయి తప్ప అభివృద్ధి లేదని మండిపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక చంద్రగిరి నియోజకవర్గంలో గుండెపోటుతో మరణించిన వారి కుటుంబ సభ్యులను బుధవారం ఉదయం భువనేశ్వరి పరామర్శించారు. అనంతరం సాయంత్రం అగరాలలో ఏర్పాటు చేసిన 'నిజం గెలవాలి' సభలో మాట్లాడారు. నేను రెండు రోజుల క్రితం నారావారిపల్లెకు వెళ్లినప్పుడు గతంలో నా కుటుంబంతో గడిపిన సంఘటనలు గుర్తొచ్చి గుండె పిండేసినట్లయింది. నా మనసులోని బాధను సాటి మహిళలుగా మీరు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా. నేను ఇక్కడికి వచ్చింది రాజకీయాలు మాట్లా డటానికి, రాజకీయాలు చేయడానికి కాదు. మొదటి సారిగా ఒక సభలో మాట్లాడుతున్నా. తప్పులుంటే నన్ను క్షమించండని భువనేశ్వరి అన్నారు.

నిజం గెలవాలనేది ఒక పోరాటం... ఈ పోరాటం నా ఒక్కదానిదే కాదు.. మీ అందరిదీ. ఈ పోరాటం మన రాష్ట్రం కోసం, మన కోసం, మన బిడ్డల భవిష్యత్ కోసం. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని, పార్టీని ఒక క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లారు. ఎన్టీఆర్ నమ్మిన ప్రజలే దేవుళ్లు... సమాజమే దేవాలయం అనే నినాదంతో ఎన్టీఆర్ ట్రస్టును చంద్రబాబు నెలకొల్పారు. దాన్ని నేను నడిపిస్తున్నా. సేవా కార్యక్రమాలు, బ్లడ్ క్యాంప్‌లు, మెడికల్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నాం. 3 వేల మంది అనాథ పిల్లలను చదివిస్తున్నాం. తిరుపతిలో వరదలు వస్తే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా 49 కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థికసాయం అందించాను. చంద్రబాబు గురించి నాకంటే మీకే ఎక్కువ తెలుసు.. ఆయన జీవితమంతా ప్రజలు.. ప్రజలు అంటూ కష్టపడుతూనే ఉన్నారు. ఆయన మనసులో టీడీపీ బిడ్డలది మొదటి స్థానం అయితే, మా కుటుంబానిది రెండో స్థానం. 14 ఏళ్లు చంద్రబాబు సీఎంగా పని చేశారు..ఆ 14 ఏళ్లు ఏపీని ముందుకు తీసుకెళ్లాలనే తపించారు. ఆయన 25ఏళ్ల క్రితం ఒక విజన్‌తో ఆలోచించి హైటెక్ సిటీని కట్టారు. రాళ్లు, రప్పలు, లైట్లు కూడా లేని ప్రాంతంలో హైటెక్ సిటీ ఏంటని అందరూ నవ్వారు. చంద్రబాబు అంతగొప్ప.. ఇంతగొప్ప అని నేను ఎప్పుడూ చెప్పలేదు. ఏమీలేని చోట హైటెక్ సిటీ ఎందుకు అని నేను చంద్రబాబుతో అన్నప్పుడు.. హైటెక్ సిటీ ఎలా అభివృద్ధి చెందుతుందో చూడు అని నాతో అన్నారు.ఇప్పుడు ఆసిటీ ఎలా ఉందో మీ అందరికీ తెలుసు.. అది చంద్రబాబు పడ్డకష్టం. లక్షలాది మంది కుటుంబాల్లో ఆయన వెలుగులు నింపారు. ఐటీ, ఐఎస్‌బీ, ఇంకా పెద్ద పెద్ద సంస్థలను తీసుకురావడానికి ఎంతో కష్టపడ్డారు. ఎలాంటి గర్వం లేకుండా ఒక మెట్టు కిందకు దిగే వ్యక్తి చంద్రబాబు అని భువనేశ్వరి అన్నారు.

### ఏ కేసులోనూ సాక్ష్యాలు, ఆధారాలు లేవు

యువతకు ఉద్యోగాలివ్వాలి.. వారు సంతోషంగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పే వ్యక్తి. అలాంటి వ్యక్తిని 47 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ నెట్, స్కిల్ డెవలెప్‌మెంట్ కేసుల్లో దేనిలోనూ సాక్ష్యాలు, ఆధారాలు లేవు... అయినా కేసులు పెట్టారు. స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టులో మొదట రూ.3వేల కోట్ల అవినీతి అన్నారు. తర్వాత రూ.370కోట్లు అన్నారు. ఇప్పుడు రూ.27 కోట్ల అవినీతి అంటున్నారు. వారు పెట్టే కేసుల్లో ఏమన్నా అర్థం ఉందా.? స్కాం జరిగిందని చెబుతున్నారు. మరి ఆ డబ్బులు ఎవరికన్నా వెళ్లినట్లు లెక్కలు ఉన్నాయా.. ఆధారాలు ఉన్నాయా.. లేవు. చంద్రబాబుపై కేసుల మీద కేసులు పెడుతున్నారు. అది తప్ప వారికి మరో ధ్యాస లేదు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనిగానీ, ఉద్యోగాలు ఇవ్వాలన్న ఆలోచన గానీ లేదు. 2014లో రాష్ట్ర విభజన జరిగాక చంద్రబాబు ఎంతో కష్టపడ్డారు. రోజుకు మూడున్నర గంటలు మాత్రమే నిద్రపోయేవారు. ప్రజలకు మంచి చేసి, దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్ చేయాలని పరుగులు పెట్టేవారు. మీకేమన్నా పిచ్చిపట్టిందా.. నిద్రపోకుండా కష్టపడుతున్నారు, ప్రజలకు సేవ అంటూ ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోవడం లేదని నేను అనేదాన్ని. అలా అడిగిన తర్వాత రెండు రోజులు సాధారణంగా ఉంటూ తరువాత మళ్లీ నిద్రలేకుండానే కష్టపడేవారు. అలాంటి వ్యక్తిని ఈ రోజు జైల్లో పెట్టారు. మొన్నటి అంగళ్లు ఘటనలో ఆయనపై హత్యాయత్నం కేసులు పెట్టారు. రైతులకు నీరందించాల్సిన నీటి ప్రాజెక్టులు నిర్వీర్యం అవుతున్నాయని అడిగినందుకు కేసులు పెట్టారని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు.

### పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ బిడ్డలు శ్రీకాకుళం నుండి కుప్పం వరకు సైకిల్ యాత్ర చేస్తే పుంగనూరులో వారి చొక్కాలు చింపి, జెండాలు తొలగించి అవమానించారు. ఎంత మందిని అరెస్టు చేసినా టీడీపీ జెండా పట్టుకునే కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్తారని మర్చిపోతున్నారు. వారి చేష్టలతో ప్రజల్ని రెచ్చగొడుతున్నారు. ఈ పోరాటాన్ని మనం ముందుకు తీసుకెళ్లాలి. యువగళం పాదయాత్రలో లోకేష్ మైక్, సౌండ్ వాహనం, స్టూల్ కూడా ఎత్తుకెళ్లారు. ఎంత దిగజారి ప్రవర్తిస్తున్నారో అర్థం చేసుకోవాలి. టీడీపీ శ్రేణులు కనబడితే కేసులు పెడుతున్నారు. నేను ఎవర్ని కలిసినా నాపై 10 కేసులు, 20 కేసులు ఉన్నాయని చెబుతున్నారు. కేసులు పెట్టడం 50 రోజులు జైల్లో పెట్టడం చేస్తున్నారు. యువగళం వాలంటీర్లను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నిరంతరం పడుతున్న కష్టం ప్రజలకు తెలుస్తుందా.. లేదా అనుకునేదాన్ని. కానీ నేడు ప్రతి ఒక్కరికీ పాదాభివందనం చేస్తున్నా. ప్రజలంతా చంద్రబాబు కష్టం గుర్తుంచుకున్నారు. మహిళలు, ప్రజలు చంద్రబాబు కోసం బయటకు వచ్చి పోరాడుతున్నారు. పోరాడుతున్న వారిని ఆడ, మగ అని చూడకుండా పోలీసులు ఇష్టానుసారంగా కొడుతూ లాక్కెళ్లి వ్యానుల్లో పడేస్తున్నారు. స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారు. ఇదేనా పరిపాలన అంటే.? ప్రజలు ఎందుకు బయటకు వచ్చి పోరాడుతున్నారో అర్థం చేసుకోవాలి. చంద్రబాబు మహానాయకుడు అని, మహిళలకు భద్రత కల్పిస్తారని నమ్ముతున్నారు. మహిళల కోసం చంద్రబాబు 22 పథకాలు తీసుకొచ్చారు. మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తి పథకాలు ప్రకటించారు. ఆయన బయట ఉండుంటే దసరాకు మరిన్ని పథకాలు మహిళలకు ప్రకటించేవారు. ఇవాళ కాకపోయినా, రేపైనా నిజం గెలిచి చంద్రబాబు బయటకు వస్తారు. చంద్రబాబును నిర్బంధిస్తే భౌతికంగా, మానసికంగా బలహీనపడతారని, పార్టీ చెల్లాచెదరవుతుందని ఈ ప్రభుత్వం అనుకుంది. ఆ కుట్రతోనే ఎన్నికలకు ముందు ఇవన్నీ చేస్తున్నారు. చంద్రబాబు చాలా స్ట్రాంగ్ పర్సనాలిటీ కలిగిన వ్యక్తి. 45 ఏళ్లలో ఇలాంటివి ఎన్నో ఎదుర్కొన్నారు..ఆయనకు ఇదొక సమస్య కాదని భువనేశ్వరి ధీమా వ్యక్తం చేశారు.

### మన స్వేచ్ఛకోసం, చంద్రబాబు కోసం పోరాడుదాం

త్వరలో చంద్రబాబు వచ్చి మీ కోసం సేవాభావంతో ఇంకా కష్టపడతారు. ఐదేళ్ల పాటు చంద్రబాబు సీఎంగా ఉంటే రాష్ట్రం ఎంత సంతోషంగా ఉందో మీరంతా చూశారు. మనం కూడా రాష్ట్రం గురించి గర్వంగా చెప్పుకునేవాళ్లం.ఇప్పుడు పాలన చూస్తుంటే ప్రభుత్వం ఉందా అనిపిస్తోంది. చంపడాలు, భయపెట్టడాలు, రేప్‌లు, గంజాయి తప్ప రాష్ట్రంలో అభివృద్ధి కనబడటం లేదు. మహిళలకు భద్రత లేదు.. బయటకు రావాలంటే భయపడుతున్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ప్రజలందరికీ భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంది. నచ్చిన వృత్తి స్వీకరించే స్వేచ్ఛ ఉంది. మన దేశం ప్రజాస్వామ్య దేశం అని మనం చెప్పుకుంటున్నాం.. కానీ మన రాష్ట్రంలో అరాచకం జరుగుతోంది. బ్రిటీష్ వాళ్లతో పోట్లాడినట్లు ఈ ప్రభుత్వంతో పోరాడాల్సి వస్తోంది. మనమంతా చేయీ, చేయీ కలిపి పోరాడాలి.. అడుగు ముందుకే తప్ప వెనక్కి వేయకూడదు.మనకు ఎన్టీఆర్ పౌరుషం నేర్పించారు. అదేంటో వారికి చూపిద్దాం. చంద్రబాబును జైల్లో నిర్బంధించామని వాళ్లు అనుకుంటున్నారు. చంద్రబాబును కాదు, రాష్ట్రాన్ని, న్యాయాన్ని నిర్బంధించారన్న సంగతి వారు మర్చిపోయారు. మీరంతా నాతో నిజం గెలవాలి అనే పోరాటంలో పాల్గొనాలి. మన స్వేచ్ఛకోసం పోరాడదాం.. చంద్రబాబు కోసం పోరాడుదాం.. మన కోసం పోరాడుదాం. నిజం గెలవాలి.. నిజమే గెలవాలి.. సత్యమేవ జయతే.. జైహింద్ అని భువనేశ్వరి ప్రసంగం ముగించారు.

# ఎంత కష్టమైనా సరే నిజాయితీని వీడొద్దు

## నాన్నగారు మాకు చెప్పిందదే: నారా భువనేశ్వరి

- తెలుగు జాతి ఉన్నతి కోసం పాటుపడాలని సూచించారన్న భువనేశ్వరి
- నిజం గెలవాలి యాత్రలో ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకున్న వైనం

నారావారిపల్లె: ఎంత కష్టమైనా సరే నిజాయతీని వీడొద్దని, తెలుగు వారి ఉన్నతికి పాటుపడాలని తన తండ్రి దివంగత ఎన్టీఆర్ చెప్పారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బుధవారం నారావారిపల్లెలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించాక నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగు జాతి అభ్యున్నతికి ఎన్టీఆర్ తన జీవితాన్నే అంకితం చేశారని గుర్తుచేశారు. ఎల్లప్పుడూ సత్య మార్గంలోనే నడవాలని, ఎన్ని కష్టాలు ఎదురైనా సరే దారిమార్చుకోవద్దని చెప్పారని వివరించారు. ఎన్టీఆర్ బాటలోనే నడుస్తూ తెలుగు జాతి సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం టీడీపీ అధినేత చంద్రబాబు పాటుపడుతున్నారని భువనేశ్వరి వివరించారు.

అలాంటి వ్యక్తిని అన్యాయంగా జైలులో పెట్టారని, 47 రోజులుగా బంధించి ఉంచారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో చంద్రబాబుకు అండగా నిలిచిన వారిని, ఆయన జైలు పాలవడం తట్టుకోలేక చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు యాత్ర మొదలు పెట్టానని చెప్పారు. మద్దతుదారులను కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలు ఆశీర్వదించాలని భువనేశ్వరి కోరారు.



## అమిత్ షాతో పవన్ కళ్యాణ్, కిషన్ రెడ్డి భేటీ.. తెలంగాణలో పొత్తులు, సీట్లపై చర్చ

ఢిల్లీ: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి భేటీ ముగిసింది. తెలంగాణలో పొత్తులు, సీట్ల సర్దుబాటుపై బుధవారం ముగ్గురు నేతలు చర్చించారు. జనసేన, తెలంగాణ బీజేపీ నేతలు తిరుగు ప్రయాణమయ్యారు. అమిత్ షాతో కలిసిన తరువాత మీడియాతో మాట్లాడకుండానే పవన్, కిషన్‌రెడ్డి వెళ్లిపోయారు. భేటీకి ముందు మాత్రం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. చర్చల అనంతరం స్పష్టతఇస్తాం. జనసేన..ఎన్డీయే భాగస్వామి..ప్రస్తుతం తెలంగాణ వ్యవహారాలపై చర్చించాం. ఏపీకి సంబంధించి అక్కడి పార్టీ..లేదా కేంద్ర పార్టీ చూస్తుంది. అక్టోబర్ 1న బీజేపీ సీఈసీ మీటింగ్.. అ తర్వాతే రెండో జాబితా విడుదల చేస్తామని కిషన్‌రెడ్డి అన్నారు.

## రోజా చిల్లర వసూళ్లపై సీబీఐ విచారణ చేయిద్దాం: అనిత



నారావారిపల్లె: నిజాలకు ప్రతి రూపం చంద్రబాబు అయితే అబద్దాలకు ప్రతి రూపం జగన్ అని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. నారావారిపల్లెలో అనిత బుధవారం మీడియాతో మాట్లాడుతూ మంత్రి రోజాపై మండిపడ్డారు. తిరుమలకు వెళ్లిన నారా భువనేశ్వరి తిరుమలలో ఎక్కడా రాజకీయాలు మాట్లాడలేదు. తన భర్తతో, వేంకటేశ్వరస్వామితో తనకు ఉన్న అనుబంధాలను గుర్తుచేసుకున్నారు. అయితే మంత్రి రోజా తిరుమలకు వెళ్లి దేవుడి ఆలయం ముందు నుంచి రాజ కీయాలు మాట్లాడి తన గొయ్యి తానేతవ్వుకున్నారు. వెంకన్నతో ఆటలు ఆడుకుంటే భవిష్యత్తు ఉండదు. తిరుమల గాలి తగిలి తేనే పవిత్రమైన చైతన్యం వస్తుంది. రోజాకు ఎందుకు అలా లేదు అంటే... ఆమెకు వసూళ్లపైనే ప్రేమ కాబట్టి. ఆమె తిరుమలకు వెళ్లిన ప్రతిసారీ ముప్పై టిక్కెట్లు అమ్ముకుంటుందట. చికెన్ కొట్టు వాడి నుంచి కిరాణాకొట్టు, మార్బుల్ కొట్టు వరకు ఎవరిని వదలకుండా మామూళ్లు తీసు కుంటోంది. నువ్వు చేస్తున్న చిల్లర వ్యాపారంపైన సీబీఐ విచారణ చేయిద్దాం. రోజా నియోజకవర్గ పరిధిలోని నింద్రలో ఎర్రమట్టి అమ్మకాలపై కూడా సీబీఐ విచారణచేయాలి. రోజా గంజి స్టేజీ నుంచి ఇప్పుడు బెంజి కథ వరకు రాష్ట్రంలో అందరికీ తెలుసు. రోజా చేతివాటం ట్రస్టుపెట్టింది. ఆమె చేతివాటం డబ్బులను ఆ ట్రస్టులో వేస్తోంది. పవన్ కల్యాణ్, లోకేశ్ ఒక ఫ్రేమ్‌లో కన్పిస్తేనే ఇలా వణికి పోతున్నారు. వారు ఇద్దరు రంగంలోకి దిగితే ఐకపైసీపీ పరిస్థితిఏమిటని అనిత వ్యాఖ్యానించారు.

# కార్యకర్తల మృతి చంద్రబాబును కలిచివేసింది

### ప్రతి బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: నారా భువనేశ్వరి

- చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక గుండెపగిలి మరణించిన వారి కుటుంబాలకు పరామర్శ
- ప్రవీణ్ రెడ్డి, చిన్నబ్బ కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున ఆర్థికసాయం



చంద్రగిరి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టయి జైల్లో ఉన్నా అయన మనసంతా ప్రజలపైనే ఉందని అయన సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనోవేదనతో గుండె పగిలి పలువురు కార్యకర్తలు మరణించడం బాధాకరమన్నారు. తిరుపతి జిల్లాలో మూడు రోజులపాటు నిర్వహించనున్న 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున బుధవారం భువనేశ్వరి చంద్రగిరి నియోజకవర్గంలో పర్యటించారు. పరామర్శకు ముందు నారావారిపల్లెలో తండ్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చంద్రబాబు అరెస్టుతో మనోవేదనకు గురై చంద్రగిరికి చెందిన ఎ ప్రవీణ్ రెడ్డి ఈ నెల 17న, పాకాల మండలం, నేంద్రగుంటకు చెందిన కనుమూరి చిన్నబ్బ సెప్టెంబర్ 25న మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను భువనేశ్వరి బుధవారం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ...పార్టీ కార్యకర్తలు చనిపోయినప్పుడు వారిని కలిసి భరోసా ఇవ్వడం మా బాధ్యత. అరెస్టును జీర్ణించుకోలేక కార్యకర్తలు చనిపోయారన్న విషయం తెలుసుకుని చంద్రబాబు ఎంతో బాధపడ్డారు. అయన జైల్లో ఉన్నా మనసంతా ప్రజలపైనే ఉంది. మా కుటుంబం కంటే కార్యకర్తలపైనే ఆయనకు ధ్యాస ఎక్కువ. ప్రవీణ్ రెడ్డి, చిన్నబ్బ మృతి బాధాకరం. ప్రవీణ్ రెడ్డి చనిపోయిన రెండు రోజులకు బిడ్డ పుట్టాడని తెలిసింది..బిడ్డను చూసుకునే భాగ్యం ప్రవీణ్ రెడ్డికి లేదన్న విషయం తెలిసి చాలా బాధేసింది. కుమారుడిగా తల్లిదండ్రులకు ప్రవీణ్ రెడ్డి ఎలా అండగా ఉన్నారో..పార్టీ కూడా అంతే అండగా ఉంటుంది." అని భువనేశ్వరి భరోసా ఇచ్చారు.

### ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం

చంద్రబాబు అరెస్టు జీర్ణించుకోలేక మృతి చెందిన ఎ ప్రవీణ్ రెడ్డి, కనుమూరి చిన్నబ్బ కుటుంబ సభ్యులకు నారా భువనేశ్వరి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.







సంచార న్యాయస్థానం

పేద ప్రజల సౌకర్యం కోసం సంచార నాయస్థానాలని ప్రవేశపెట్టిన అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

## నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' నేటి పర్యటన వివరాలు

### శ్రీకాళహస్తి నియోజకవర్గం, తిరుపతి నియోజకవర్గం

- 26వ తేదీ ఉదయం 9 గంటలకు నారావారిపల్లె నుండి శ్రీకాళహస్తి నియోజకవర్గానికి వెళతారు.
- 10.30 గంటలకు తొట్టెంబేడు మండలం, తంగెళ్లపాలెం గ్రామానికి చెందిన మోదం వెంకటరమ కుటుంబ సభ్యులకు పరామర్శ.
- 10.50 గంటలకు తొట్టెంబేడు మండలం, కొనతనేరికి చెందిన గాలి సుధాకర్ కుటుంబ సభ్యులకు పరామర్శ
- 11.30 గంటలకు తొట్టేంబేడు మండలం, కాసారం గ్రామానికి చెందిన పరుచూరు వెంకటసుబ్బయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు.
- 4.00 గంటలకు తిరుపతిలోని అంకుర ఆసుపత్రి సమీపంలో మహిళలతో సమావేశం

మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ



రైతు బజార్లు
దళారుల బెడద తొలగించి రైతులకు, వినియోగదారులకు లబ్ది చేకూరే విధంగా రైతు బజార్లు ఏర్పాటు చేశారు మన చంద్రన్న
- టి.డి. జనార్ధన్

యువతకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?




నేడు
ప్రభుత్వ కాంట్రాక్టులు 50% యువతకు ఇస్తామని చెప్పి అన్ని పనులు, పదవులు ఒక వర్గానికే కట్టబెట్టారు.

ఉపాధి లేకుండా యువతను నిర్వీర్యం చేస్తున్న జగన్‌రెడ్డి





తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని అగరాలలో బుధవారం రాత్రి జరిగిన నిజం గెలవాలి సభలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఉద్వేగంగా ప్రసంగించారు. తాను రాజకీయాలు మాట్లాడేందుకు, రాజకీయాలు చేసేందుకు రాలేదంటూ ఆమె చెప్పిన మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. నా మనసులోని బాధను సాటి మహిళలుగా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానప్పుడు సభకు హాజరైన మహిళలనుంచి మంచి స్పందన వచ్చింది. ఒక సభలో మాట్లాడటం తనకు ఇదే మొదటి సారి అన్నారు. నిజం గెలవాలి..నిజమే గెలవాలని భువనేశ్వరి ఉద్ఘాటించారు.





















# సామాజిక న్యాయానికి పూర్తిగా ద్రోహం చేసి రోడ్డెక్కుతున్న జగన్ పార్టీ

## బస్సు యాత్ర చేయటానికి జగన్‌కు అర్హత ఉందా అని ప్రశ్నించిన ఆనంద్ బాబు

అమరావతి: జగన్ పాలనలో ఐదుగురు దళిత మంత్రులున్నా దళితులకు ఉపయోగం లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు ధ్వజమెత్తారు. జగన్ పాలనలో 27 మంది దళిత ఎమ్మెల్యేలున్నా దళితుల బాగు కోసం ఏ విధంగాను పని చేయటం లేదన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ.. జగన్ రెడ్డి ప్రభుత్వం సామాజిక సాధికార బస్సు యాత్రలు దేనికి చేస్తోందో అర్థం కావడం లేదన్నారు. ప్రాంతాలవారీగా చేస్తున్నారు. దీనివల్ల ఉపయోగ మేమిటి? అసలు జగన్‌కు సామాజిక సాధికారత అంటే అర్థం తెలుసా? దళిత మంత్రులు, నాయకులకు ఇన్నాళ్లు సామాజిక సాధికారత గుర్తుకు రాలేదా? గతంలో దేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని, అంటరానితనం, అస్పృశ్యతల మధ్య కొట్టుమిట్టాడుతుంటే బీఆర్ అంబేద్కర్ వారికి రాజ్యాంగం ప్రకారం ప్రత్యేక హక్కులు, రాయితీలు, రిజర్వేషన్‌లు కల్పించారు. కేంద్రంలో గానీ, రాష్ట్రంలో గానీ అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల్ని దళితులు, గిరిజనులకు కల్పిస్తూ వచ్చాయి. అణగారిన వర్గాలను ఉన్నత వర్గాలతో సమానంగా చేయడమే సాధికారత. వైసీపీ ప్రభుత్వంలో సామాజిక సాధికారత లేదు. వైసీపీ ప్రభుత్వం సాధికారత సాధించే దిశగా ఎప్పుడూ ప్రయత్నించలేదు. అందుకోసం కనీసం ఒక్క పథకం కూడా అమలు చేయలేదు. రాష్ట్రంలో సాంఘీక సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా సామాజిక సాధికారత సాధించే దిశగా చంద్రబాబు హయాంలో ప్రయత్నించారు. ఆయా వర్గాల అభ్యున్నతికి అనేక పథకాలను తీసుకొచ్చారు. నేడు జగన్ వాటిని పూర్తిగా తుంగలో తొక్కారు. సామాజిక న్యాయాన్ని అటకెక్కించారు. సామాజిక న్యాయానికి నిట్టనిలువునా గొంతు కోశారు. దగా చేశారు. సామాజిక న్యాయం గురించి డిబేట్లలో మాట్లాడటానికి అనేక సార్లు పిలిచాం. వైసీపీ నాయకులెవరూ ముందుకు రాలేదు. దళిత మంత్రులు, ఎమ్మెల్యేలకు ఆత్మాభిమానం లేదు. అమ్మఒడి స్కాలర్ షిప్‌లు గతంలోనూ టీడీపీ ప్రభుత్వం ఇచ్చింది. టీడీపీ హయాంలోని ఫ్రీ స్కాలర్ షిప్ పథకమే విద్యా దీవెన పథకం. గతంలో టీడీపీ ప్రభుత్వం హాస్టళ్లకు ఇచ్చే మెస్ ఛార్జీలు, వసతి బిల్లులకు పేరు మార్చి వసతి దీవెన అంటున్నారు. కొత్తగా ఏమీ చేయలేదు. రాష్ట్ర బడ్జెట్ ను విడగొట్టారు. కులాలవారీగా వేరు చేశారు. తెల్ల రేషన్ కార్డుపై రూపాయికి కిలో బియ్యం ఇచ్చే పథకంలో కూడా కులాలవారీగా కార్డులెన్ని ఉన్నాయో లెక్కేసి ఏ కులానికి ఎన్ని కోట్లు ఇస్తున్నా మనేది ప్రభుత్వం ప్రజలకు చూపుతోంది. వైసీపీ మం త్రులు, ఎమ్మెల్యేలు ఎస్సీ కులంలో పుట్టి, ఎస్సీలుగా ఉండి ఎస్సీలకు అన్యాయం చేస్తున్నారు. అనాదిగా వస్తున్న పలు పథకాలు రద్దయ్యాయని ఆనందబాబు విమర్శించారు.



**టీడీపీ హయాంలో బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ద్వారా 70 వేల మందికి లబ్ధి**

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ద్వారా నాలుగేళ్లలో 70 వేల మంది విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లలో చదువు కోవడానికి అవకాశం కల్పించాం. ఈ ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను రద్దు చేసింది. రద్దు చేసినందుకు హైకోర్టు కు వెళ్లాం. ఈ పథకాన్ని పునరుద్ధరించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. తాగునీటి పథకానికి దాదాపు 4వందల కోట్లు సబ్‌ప్లాన్ నిధులు వెచ్చించాం. రూ.16 వందల కోట్లు సీసీ రోడ్లకు ఖర్చు పెట్టాం. 4 లక్షల మందికి ఎస్సీ కార్పొరేషన్ బ్యాంక్ లింక్ డ్ స్కీములిచ్చాం. ఇంకా అనేక పథకాలకు వేల కోట్లు ఖర్చు పెట్టాం. కేంద్రం నుంచి ఎన్‌ఎస్‌ఎఫ్ డీసీ, ఎన్ ఎస్ కే ఎఫ్ డీసీలను తీసుకొచ్చి దాదాపు 17వందల మందికి ఇన్నోవా కార్లు ఇచ్చాం. వేల కోట్లు ఖర్చు చేసి అనేక మందికి స్వయం ఉపాధికల్పించాం. వైసీపీ ప్రభుత్వం ఒక్కరికి కూడా లబ్ధి చేకూర్చలేదు. ఎస్సీ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారు. ఒక్కరికి కూడా రుణమివ్వలేదు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులు ఎలా లబ్ధి పొందారో ప్రస్తుత దళిత మంత్రులు, శాసనసభ్యులు ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. చంద్రబాబు పెట్టిన 27పథకాలను రద్దుచేస్తే మాట్లాడే దమ్ము, ధైర్యం నేటి వైసీపీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు లేక పోయింది.భూమి కొనుగోలు పథకం ద్వారా భూములు లేని దళితులకు వేల ఎకరాలు కొనిచ్చింది టీడీపీ ప్రభుత్వం. ఆ భూముల్ని నేడు వైసీపీ ప్రభుత్వం లాక్కుంది. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు అదనపు ప్రయోజ నాల కోసం ఖర్చు చేసుకోవాలి. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామాల్లోని దళితవాడల్లో ఆరు వేల కిలో మీటర్ల మేర సీసీ రోడ్లనిర్మాణం చేశామని ఆనందబాబు చెప్పారు.

**దళితుడిని హత్య చేసినా ఎమ్మెల్సీ అనంతబాబుకు పార్టీలో పెద్దపీట**

వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన వద్ద డ్రైవర్‌గా పనిచేసే సుబ్రమణ్యం అనే దళితుడిని చంపేసి శవాన్ని తీసుకెళ్లి డోర్ డెలివరి చేస్తే మొక్కుబడిగా పార్టీ నుండి సస్పెండ్ చేశామనిచెప్పి రాచమర్యాదలతో జైలు నుంచి తీసుకొచ్చారు. అతనికి రెడ్ కార్పెట్ పరిచారు. పార్టీలో పెద్దపీట వేస్తున్నారు. ముఖ్యమంత్రి నిర్వహించే లెజిస్లేచర్ పార్టీసమావేశాల్లో,తూర్పుగోదావరి జిల్లాలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశాల్లో అతడితో చెట్టాపట్టా లేసుకుని తిరిగారని ఆనందబాబు తప్పుబట్టారు.

**ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు శిరోముండనం**

ఇసుక మాఫియా గురించిప్రశ్నించాడని వరప్రసాద్ అనే దళితుడికి పోలీసు స్టేషన్‌లో శిరోముండనం చేశారు. సీఎం సొంత జిల్లాలో నాగమ్మ అనే దళిత మహిళను హత్యచేస్తే అడగడానికి వెళ్లిన టీడీపీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కేసులు పెట్టారు. అలాంటి జగన్ ప్రభుత్వం సాధికారత గురించి మాట్లాడటమా? దళిత నియోజకవర్గాల మధ్య ఉన్న రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి నిస్తేజం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు అందోళన చేస్తుంటే వారి చేతులకు బేడీలు వేసి నడిపించారు. పైగా వారిమీదే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టారని ఆనందబాబు విమర్శించారు

**ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను నిర్వీర్యం చేసినవారు సాధికారత గురించి మాట్లాడటమా?**

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను అడ్డగోలుగా నిర్వీర్యం చేసినవారు సాధికారత గురించి మాట్లాడుతున్నారు. సాధికారత ద్వారా దళితులకు ఏం చేశారని చెబుతారు? 2001లో అంటరానితనంపై జస్టిస్ పున్నయ్య ఏకసభ్య కమిషన్‌ను వేసి రాష్ట్రంలో సంవత్సర కాలంపాటు స్థితిగతులను అధ్యయనం చేయించి జస్టిస్ పున్నయ్య 42 సిఫార్సులు ఇస్తే సిఫార్సులకు సంబంధించిన 18 జీవోలను విడుదల చేసి.. ఎస్సీ ఎస్టీ కమిషన్ ను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుంది. చంద్రబాబుపై అవాకులు, చవాకులు పేలడం మంచిదికాదు. అలాంటి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను నిర్వీర్యం చేశారు. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ గా ఎన్టీరామారావు ఉన్న హయాంలో బీఆర్ అంబేద్కర్ కు భారత రత్న అవార్డు ఇచ్చారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో అంబేద్కర్ విగ్రహం పెట్టడం కూడా ఎన్టీ రామారావు కృషే. దళితులైన కేఆర్ నారాయణ్ రాష్ట్రపతి కావడంలో, జీఎంసీ బాలయోగిని లోక్ సభ స్పీకర్ చేయడంలో చంద్రబాబు నాయుడు చొరవ ఉంది. వైసీపీలోని దళిత ఎమ్మెల్యేలు, మంత్రులు ఆత్మగౌరవంగా బతకాలి. ప్రతిపక్షాల గొంతు నులమడం సరికాదు. చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టడంతో గొప్ప విజయం సాధించినట్లుగా స్వీట్లు పంచుకోవడం, బాణాసంచా కాల్చుకోవడం, పండుగ చేసుకోవడం సైకోయిజానికి నిదర్శనం. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు పేద, బడుగు వర్గాల పక్షాన ఉంటుంది. నరకాసుర వధ మొదలైంది. కొనసాగుతుంది. వైసీపీకి సమయం దగ్గరపడింది. ఏ దళితులను వంచించారో ఆ దళితులే వైసీపీకి బుద్ధి చెబుతారని ఆనందబాబు స్పష్టం చేశారు.

# జగన్ అసమర్థుడు అనేది కొడాలి నానీ అభిప్రాయమా: బుద్దా వెంకన్న

**మృగరాజైన సింహానికి ఆపద వస్తే సివంగి బయటికొస్తుంది..**
**చంద్రబాబుకు ఆపద రావడంతో భువనేశ్వరి బయటికొచ్చారని వాఖ్య**

అమరావతి: మృగరాజైన సింహానికి అపద రావడంతో సివంగి బయటికొచ్చినట్లు టీడీపీ అధినేత చంద్రబాబుకు ఆపద రావడంతో ఆయన సతీమణి భువనేశ్వరి బయటికొచ్చారని టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బుద్దా వెంకన్న మాట్లాడుతూ...ఏనాడూ బయటికి వచ్చి రాజకీయాల్లో తలదూర్చని భువనేశ్వరి బయటికొచ్చి 'నిజం గెలవాలి' అని యాత్ర చేస్తుంటే కొడాలి నాని అవాకులు చవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. మొదటిసారి కొడాలి నాని వాస్తవాలు మాట్లాడాడు. జగన్ గురించి నిజాలు బయట పెట్టాడు. దీన్ని బట్టి మంత్రి పదవి పోయిందని జగన్ పై కొడాలి నానీకి కోపం ఉన్నట్లు తెలస్తోంది. జగన్మోహన్ రెడ్డి అసమర్థుడు, పనికిరాని వాడు అని కొడాలి నాని నోటి వెంట వచ్చింది. ఇది వాస్తవం అని అందరూ అనుకుంటున్నారు. కాకపోతే జగన్మోహన్ రెడ్డి పేరుకు బదులు కొడాలి నాని వేరే పేరు ఉచ్చరించాడు. కొడాలి నాని మాట్లాడిన మాటలను మేము స్వాగతిస్తున్నాం. జగన్మోహన్ రెడ్డికి 15 సీట్లు కూడా రావని తేలిపోయింది. అందుకే జగన్మోహన్ రెడ్డి దమ్ము, ధైర్యం కోల్పోయాడు. 73 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు నాయుడు సింహం. అడవిని కాపాడటానికి మృగరాజు ఎలా ఉంటాడో రాష్ట్రాన్ని కాపాడటానికి చంద్రబాబు నాయుడు అలా ఉన్నారు. శేషాచల అడవుల్లోని గంధపు చెక్కల స్మగ్లర్లు అందరూ జగన్ అనుచర గణమే. అడవిని కాపాడటానికి మృగరాజు ఉండాలి. జగన్మోహన్ రెడ్డి అనుచర గణం సంగతి చూడాలంటే చంద్రబాబు నాయుడు ఉండాలి. సింహం ఉంటే అడవిలో ఎవరూ దూరరు. అలాగే చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉంటే జగన్ లాంటి క్రూరులు భయపడతారు. తన ఆటలు సాగవు అని జగన్మోహన్ రెడ్డి తెలుసుకున్నాడు. తను ఓడిపోతున్నట్లు గ్రహించాడని బుద్దా వెంకన్న అన్నారు.

**భయంతోనే పిచ్చి మాటలు**

పిరికిపంద జగన్ ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా అవినీతి మరక అంటించి చంద్రబాబు నాయుడును జైల్లో వేయించారు. సింహాన్ని బంధిస్తే శివంగిలాగా భువనేశ్వరి ముందుకు రావటంతో వైసీపీ నాయకులకు వెన్నులో వణుకు పుట్టింది. అందుకే భువనేశ్వరి, బ్రాహ్మణి మీద అవాకులు చవాకులు పేలుతున్నారు. ఎన్టీ రామారావు నా దైవం అని మాట్లాడే కొడాలి నానికి ఎన్టీఆర్ కుమార్తె గురించి మాట్లాడే అర్హత లేదు. కొడాలి నానిని గుడివాడ ప్రజలు బట్టలూడదీసి కొడతారు. ఎన్టీఆర్ దేవుడు అయినప్పుడు ఎన్టీఆర్ కుమార్తె దేవత కాదా? మాకు చంద్రబాబు నాయుడు దేవుడు, నారా భువనేశ్వరి దేవత. లోకేష్‌ని దేవుడి కుమారుడని, బ్రహ్మణిని దేవుడి కోడలు అని దేవాన్ష్ ని దేవుడి మనవడని మేము అనుకుంటాము. అలా కొడాలి నాని ఎందుకు అనుకోవడం లేదు. జగనాసురుడిని కొడాలి నాని మెప్పించి, మళ్లీ మంత్రి పదవి పొందాలని చూస్తున్నాడు. కొడాలి నాని అతివాగుడుకు జనాలు ఛీ కొదుతున్నారు. ఆఖరికి కొడాలి నాని భార్య, పిల్లలు సైతం కొడాలి నానిని అసహ్యించుకుంటున్నారు. ఈ విషయం కొడాలి నాని తన మిత్రులను అడిగినా తెలుస్తుంది. చంద్రబాబు నాయుడు స్కామ్ చేశారని చెబుతున్నారు. ఏం స్కాం? ఎలా చేశారు.. వివరాలు సాక్షాధారాలతో చూపండి. కొడాలి నాని 1994లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నాడు. ఇలా అందరి సభ్యత్వాలు కలిపే రూ. 27 కోట్లు అయింది. అది స్కామ్ ఎలా అవుతుందో కొడాలి నాని చెప్పాలి. స్కాం వివరాలు తెలపండి అని అడిగితే తెలుగుదేశం పార్టీకి వచ్చిన సభ్యత్వ రుసుము గురించి చెబుతున్నారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్రబాబు నాయుడు ని జైల్లో వేశారు. చంద్రబాబు నాయుడు బెయిల్ కోసం రూ. 35 కోట్లు ఖర్చు పెట్టారట.. ఇలా అయితే 16 నెలలు జైల్లో ఉన్న జగన్ కోసం ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారు? జగన్ 16 నెలలు జైల్లో ఉన్నాడు కాబట్టి 4 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉండాలి. అంత ఖర్చు పెట్టారా? జగన్మోహన్ రెడ్డికి బెయిల్ వచ్చి పదేళ్లు పైబడింది. ఈ కేసులు కోర్టుల్లో విచారణకు రాకుండా ఉండటానికి ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారు? అది ఎవడబ్బ సొమ్ము? ఇసుక, మైనింగు, లిక్కర్ల ద్వారా కోట్లాది రూపాయలు వెనకేసుకున్నారు. ఈ దబ్బంతా జగన్మోహన్ రెడ్డి కేసులకు వినియోగించుకున్నారు. అటువంటివారు చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటమా అని బుద్దా వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.

**జగనాసురుడు ఓడినరోజే దీపావళి**

ఈ జగనాసురుడిని ఓడించడానికి అందరం కంకణం కట్టుకొని ఉన్నాం. జగన్మోహన్ రెడ్డి ఓడిపోయాడని ఎన్నికల ఫలితాలు ఎప్పుడు వెల్లడిస్తారో ఆ మరుసటి రోజే ఈ రాష్ట్రానికి దీపావళి. ఆ రోజే చంద్రబాబు నాయుడును అభిమానించే వాళ్ళందరూ దీపావళి చేసుకుంటారు. నరకాసురుడి పీడ వదిలితే ఎలా పండుగ చేసుకుంటారో.. ఈ రాష్ట్రానికి జగనాసురుడి పీడ వదిలినప్పుడే నిజమైన దీపావళి. చంద్రబాబు నాయుడు కి రెండు ఎకరాల ఆస్తి నుంచి ఇన్ని ఆస్తులు, ఇంత దబ్బు ఎలా వచ్చింది అని వైసీపీ



నాయకులు అడుగుతున్నారు. చంద్రబాబు నాయుడు ఇండియాలోనే గొప్ప స్టార్ ఎన్టీ రామారావు కుమార్తెను వివాహం చేసుకొని ఆ తర్వాత హెరిటేజ్ ను స్థాపించారు. హెరిటేజ్ దినదినాభివృద్ధి చెందుతూ 30 ఏళ్ల కాలంలో అభివృద్ధి చెందింది. టాటా, బిర్లా, రిలయన్స్ వీరు కూడా కింది నుంచి పైకి వచ్చినవారే. జగన్మోహన్ రెడ్డి ఏ వ్యాపారం చేసి పైకి వచ్చాడో చెప్పాలి. జగన్మోహన్ రెడ్డి తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని రాష్ట్రంలో నడిపిస్తున్నాడు. బీసీ కులస్తుడైన వెంకట నరసయ్య దగ్గర సున్నపు బట్టీలో రాజారెడ్డి కూలీగా పనిచేసిన విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి మరవకూడదు. జగన్మోహన్ రెడ్డి ఆస్తుల అఫిడవిట్లో ఉన్న ఆస్తులు, ప్రస్తుతం జగన్ రెడ్డికి ఉన్న ఆస్తుల్లో చాలా వ్యత్యాసం ఉంది. వ్యాపారాలు చేస్తే దబ్బు వస్తుందనే కనీస జ్ఞానం జగన్ కు లేదు. కొడాలి నాని తన వాగుడును కట్టిపెట్టి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని బుద్దా వెంకన్న హెచ్చరించారు.

చైతన్యరథం

# రెట్టించిన ఉత్సాహంతో చంద్రబాబు మళ్లీ సీఎం అవుతారు: మురళీమోహన్

- టీడీపీ అధినేతకు సినీ ప్రముఖుల సంఘీభావం
- ఫిల్మ్‌ఛాంబర్ హాలులో సమావేశం



హైదరాబాద్: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఆయనకు మద్దతుగా తెలుగు చిత్రపరిశ్రమకు చెందిన ప్రముఖులు బుధవారం ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీ మురళీ మోహన్ అధ్యక్షతన హైదరాబాద్ లోని ఫిల్మ్ ఛాంబర్లో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నిర్మాతలు, దర్శకులు పాల్గొన్నారు.సరైన ఆధారాలు చూపకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం తగదని.. కాబట్టీ ఆయన్ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మురళీ మోహన్ మాట్లాడుతూ... అందరి గుండెల్లోనూ బాధ ఉంది. గుండెలు మండిపోతున్నాయి. కానీ ఎలా బయటకు రావాలి? తమ ఆవేదనను ఎలా బహిర్గతం చేయాలనే దానిపైనే అందరి ఆలోచన. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించే వారే నిజమైన నాయకులు. ఒక నాయకుడు అనే పదానికి సరైన అర్థం చంద్రబాబు. అలాంటి ఆయన్ని 74 ఏళ్ల వయసులో అరెస్టు చేసి జైల్లో పెట్టినందుకు ప్రతి ఒక్కరూ రగిలిపోతున్నారు. ఏ రోజునా కూడా బయటకు రాని మహిళా సోదరీమణులందరూ ఇప్పుడు బయటకు వచ్చి తమ నిరసన గళాన్ని తెలియజేస్తున్నారు. అడవిలో ఉండే పులులు, సింహాలను చూస్తుంటాం అవి వేటకు వెళ్లినప్పుడు నాలుగు అడుగులు వెనక్కి వేసి.. రెట్టించిన ఉత్సాహంతో ముందుకు దూకుతాయి. ఇప్పుడు చంద్రబాబు చేయబోయేది అదే. హైదరాబాద్ ఇంతగా అభివృద్ధి చెందడానికి ముఖ్య కారణం ఆయనే. అభివృద్ధి గురించి ఆలోచించే వ్యక్తికి ఇలాంటి పరిస్థితి రావడం శోచనీయం. చంద్రబాబునాయుడికి ఇదిగ్రహణం లాంటిది. గ్రహణం విడిచిన తర్వాత ఆయన కూడా దేదీప్యమానమైన వెలుగులతో కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. అమరావతిని అద్భుతమైన నగరంగా నిర్మించడం కోసం రైతుల నుంచి 35వేల ఎకరాలను సేకరించారు. అసెంబ్లీ కట్టారు. సెక్రటేరియట్ కట్టారు. హైకోర్టు కట్టారు. నాయకులు మారిన తర్వాత మూడు రాజధానుల స్కీమ్ తీసుకువచ్చారు. దేశానికి ఒక్క రాజధాని ఉంటే ఏపీకి మూడురాజధానులు కావాలా? నీతి, నిజాయతీగా ఉన్నవాళ్లకు భగవంతుడు ఎప్పుడూ అండగా ఉంటాడు. రెట్టించిన ఉత్సాహంతో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

చిత్రపురి హిల్స్, ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబుతో మాకు సత్సంబంధాలున్నాయి. చంద్రబాబుకు జరిగింది అన్యాయం. ఏదేమైనా న్యాయమే గెలుస్తుందని నమ్ముతున్నాం. ఆయన తక్షణమే విడుదల కావాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానన్నారు.

నిర్మాత కె.ఎల్.దామోదర ప్రసాద్ మాట్లాడుతూ దివంగత ఎన్టీ రామారావు కుటుంబంతో మా కుటుంబానికి వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉంది. కర్షక పరిషత్ ఛైర్మన్‌గా ఉన్నప్పటి నుంచి చంద్రబాబుతో నాకు పరిచయం ఉంది. రాజకీయ నాయుకుడు, ముఖ్యమంత్రిగా ఆయన ఎలాంటి సేవా కార్యక్రమాలు చేశారనేది ప్రజలందరికీ తెలుసు. భవిష్యత్తు తరాల కోసం ఆయన ఎప్పుడూ ఆలోచించేవారు. 1995-97 మధ్యకాలంలో ప్రస్తుత హైటెక్ సిటీ ప్రాంతంలో పరిస్థితి దారుణంగా ఉండేది. అక్కడ ఏమీ ఉండేది కాదు. ఎంతో ముందుచూపుతో ఆయన దాని రూపు రేఖలు మార్చారు. ఆయన వేసిన బాటలో ఎంతోమంది ఉన్నత స్థానాలకు వచ్చారు. చంద్రబాబు కుటుంబానికి మేము ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉంటాం. అందులో ఎలాంటి సందేహం లేదు.. ఇప్పటికైనా ఆయన్ని విడుదల చేయాలని కోరుతున్నామని తెలిపారు. రాజకీయ చదరంగంలో ఎన్నో ఆటలు ఆడతారు.. కానీ చంద్రబాబు వయసుకి కూడా గౌరవం ఇవ్వకుండా, ఎటువంటి మచ్చలేని అతన్ని ఇలా ఇన్ని రోజులు అరెస్టు చేసి ఖైదు చెయ్యడం చూస్తుంటే న్యాయవ్యవస్థ మీద నమ్మకం పోతోందని అన్నారు ప్రసాద్. బాబు గారికి తన తరపున, తన కుటుంబం తరపున ఎప్పుడూ సపోర్ట్ ఉంటుందని, ఇప్పటికైనా మించి పోయింది లేదని, బాబుగారిని వెంటనే విడుదల చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు రవికుమార్ చౌదరి మాట్లాడుతూ మేము సినిమా వాళ్లం ముఖానికి రంగులు వేస్తాం.. కానీ, శ్మశానానికి రంగులు వేయం. మేము సినిమా వాళ్లం శరీరానికి మేకప్ వేయిస్తాం కానీ డెడ్ బాడీకి మేకప్ చేయించం.

మేము అంత నిజాయతీగా ఉంటాం. కుల మతాలకు అతీతంగా సినిమా పరిశ్రమ మొత్తం 'వి ఆర్ విత్ సీబీఎన్' అని చెప్పడం కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. కేసులకు భయపడం. ధైర్యంగా ఉంటాం. అభివృద్ధి కోసం పోరాడతాం. అభివృద్ధికే ఓటు వేస్తాం అన్నారు.

నిర్మాత నట్టి కుమార్ ఈ సమావేశాన్ని నిర్వహించారు. నిర్మాత టి.ప్రసన్నకుమార్, తెలుగు ఫిలిం నిర్మాతల మండలి కోశాధికారి రామ సత్యనారాయణ, దర్శకులు రాం ప్రసాద్, వి.సముద్ర, చంద్రమహేష్, ఫెడరేషన్ ఎంప్లాయిస్ కన్వీనర్ వెల్లంకి శ్రీనివాస్ కుమార్, తెలుగు దర్శకుల సంఘం సంయుక్త కార్యదర్శి రామారావు, రామ్‌గోపాల్, సీనియర్ నిర్మాత ఆచంట గోపీనాథ్, నిర్మాత ఎస్‌వి రావు ఇంకా చాలా మంది మాట్లాడి చంద్రబాబుకి సంఘీభావం తెలిపారు. అక్రమ అరెస్టును ఖండించారు.

## కరువు విలయతాండవం, పట్టించుకోని సీఎం

- సీపీఐ రామకృష్ణ విమర్శ



విజయవాడ: ఏపీలో కరువు తాండవం చేస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. కేంద్ర బృందాలు ఇతర కరువు రాష్ట్రాల్లో పర్యటన చేస్తుంటే... అక్కడి ప్రభుత్వాలు నివేదికలు అందిస్తున్నాయన్నారు. ఇక్కడ జగన్ మాత్రం పట్టించుకోరన్నారు. రైతులు ఇప్పటికే పంటలపై వేల రూపాయలు వెచ్చించారని.. సరైన సమయంలో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రామ కృష్ణ అన్నారు. జగన్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమన్నారు. గతంలో ఎప్పుడు శ్రీశైలం, సాగర్ డ్యాంలలో ఇంతటి నీటి కొరత లేదన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో తాగునీటి సమస్య కూడా జఠిలం అయ్యే అవకాశం ఉందన్నారు. సీఎం జగన్ మైండ్ ఎప్పుడు జైలు,కోర్టుల చుట్టే తిరుగుతోందని రామకృష్ణ విమర్శించారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతోంది. పుంగనూరులో టీడీపీ కార్యకర్తల చొక్కా విప్పించడం, సైకిల్‌కి కట్టుకున్న టీడీపీ జెండా తొలగించడం నీచాతినీచం. ఇది కేవలం టీడీపీ సమస్య కాదు. ఇది ప్రజాస్వామ్యానికే విరుద్ధం. ప్రజాస్వామ్యాన్ని పాతిపెడుతున్న జగన్ సర్కార్ పై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాల్సిన అవశ్యకత ఉంది. ఏపీ ఆర్థిక పరిస్థితిపై ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి విజ్ఞప్తి చేశారంటూ.. రాష్ట్రం అప్పులకుప్పలా మారడానికి సహకారం అందించింది కేంద్రం కాదా అని రామకృష్ణ ప్రశ్నించారు. బీజేపీ, వైసీపీ డ్రామాలు ఆడుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం నడుస్తోంది బీజేపీ సహకారంతోనేనని టీడీపీ, జనసేన గమనించాలని రామకృష్ణ అన్నారు.

## మద్యం సరఫరాదారుల వివరాలు ఇవ్వమంటే

# స్పందించని ప్రభుత్వం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి విమర్శ



విజయవాడ: ఏపీలోని డిస్టలరీల యజమానుల వివరాలు ఇవ్వగలరా అని రాష్ట్ర ప్రభుత్వానికి మేము సవాల్ విసిరామని.. కానీ ప్రభుత్వం స్పందించ లేదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. బుధవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ బెవరెజెస్ కార్పొరేషన్ వద్ద 100 వరకు డిస్టలరీలు నమోదయ్యాయని, కానీ 74శాతం మద్యం సరఫరాను కేవలం 16 కంపెనీలే చేస్తున్నాయన్నారు. అదాన్ డిస్టలరీస్ 2019లో మొదలైందని,రూ.1164 కోట్లమేర మద్యం సరఫరా ఆర్డర్లు అదాన్ కంపెనీకే ఉన్నాయన్నారు.అదాన్‌కంపెనీ వెనుక ఎంపీ విజయసాయిరెడ్డి ఉన్నారని తమకు సమాచారం ఉందన్నారు. రెండు కంపెనీ లను అదాన్ బలవంతంగా చేజిక్కించుకుందని ఆమె ఆరోపించారు.చింతకాయల రాజేష్, పుట్టా మహేష్ వంటివారికి చెందిన డిస్టిలరీలను బలవంతంగా అదాన్ కంపెనీ చేజిక్కించుకుందన్నారు.

ఎస్పీవై అగ్రోస్ సంస్థకు రూ.1800 కోట్ల మేర మద్యం సరఫరా ఆర్డర్లు ఉన్నాయని,ఈసంస్థ వెనుక వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఉన్నారని పురంధేశ్వరి ఆరోపించారు. ప్రకాశం జిల్లాలో పెర్ల్ డిస్టలరీస్‌ను సీఎం జగన్ సన్నిహితులు బలవంతం పెట్టి సబ్ లీజుకు తీసుకున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి మద్యం సరఫరా చేసే కంపెనీల జాబితా.. ఆ కంపెనీల యజమానుల జాబితా ఇవ్వాలంటే ఇవ్వలేదని, ఇప్పుడు మేమే ఆ వివరాలు బయట పెట్టామన్నారు. దశలవారీ మద్య నిషేధం చేస్తామని సీఎం జగన్‌హామీ ఇచ్చారని,మద్యం తయారీ దారులు, అమ్మకం దారులను ఏడేళ్ల పాటు జైలుకు పంపుతామన్నారని.. ఇప్పుడు మద్యం తయారీదారుల జాబితా విడుదల చేశామని.. వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారని పురంధేశ్వరి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.లెక్కల్లోకి రాని మద్యం డబ్బుల వివరాలేవి అని ప్రశ్నించారు. మద్య నిషేధం అమలు చేయబోమని చెప్పి మరీ మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారన్నారు. ఫోన్ పే.. గూగుల్ పే వంటివి మద్యం దుకాణాల్లో ఎందుకు కన్పించవని పురంధరేశ్వరి నిలదీశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్‌ను కలిసి ఏపీ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై ఫిర్యాదు చేశామని పురంధేశ్వరి చెప్పారు. పార్లమెంట్‌లో చేసిన ప్రకటన ఆధారంగా ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని వివరించామన్నారు. కార్పొరేషన్లు, రాష్ట్ర ఆస్తులను తనఖా పెట్టి అప్పులు తెచ్చారని, ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ టీమ్, ఐటీ, ఈడీ ద్వారా మద్యం కుంభకోణాలపై విచారణ చేపట్టాలని కేంద్రమంత్రికి వినతి పత్రం ఇచ్చామని దగ్గుబాటి పురంధరేశ్వరి పేర్కొన్నారు.

# చంద్రబాబుని 50 రోజులు జైల్లో ఉంచి ఏం సాధించారు: చింతా మోహన్



విశాఖపట్నం: ఏపీలో కక్ష సాధింపు రాజకీయాలు నడుస్తున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ అన్నారు. విశాఖపట్నంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. ఆయన అరెస్టుకు ఆధారాలు ఎక్కడున్నాయో ఇప్పటికైనా చెప్పాలని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు. జైలు మాన్యువల్‌లోనే ఫోన్ సౌకర్యం కూడా కల్పించాలని ఉందన్నారు.

చంద్రబాబుని 50 రోజులు జైల్లో పెట్టి ఏం సాధించారని చింతా మోహన్ నిలదీశారు. అరెస్ట్ చేసి చంద్రబాబు నెత్తిన పాలు పోశారన్నారు. ఐపీఎస్ అధికారులు ఇండియన్ పొలిటికల్ సర్వీసు ప్రారంభించినట్టుందని ఎద్దేవా చేశారు. ప్రజలకు కోర్టులపై కూడా నమ్మకం పోయే పరిస్థితి ఏర్ప డిందన్నారు. రాష్ట్ర రాజకీయాలు భ్రష్టుపట్టాయన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అరుంధతి నక్షత్రంలా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వం అప్రజాస్వామిక పద్ధతుల్లో వెళుతోందని చింతా మోహన్ అన్నారు. విద్యా వ్యవస్థని భ్రష్టు పట్టించి రాష్ట్ర ప్రభుత్వం నాశనం చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఈ రోజు మార్పు వచ్చిందని.. చాలామంది ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని చింతా మోహన్ అన్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడి చేస్తుంటే.. ఇజ్రాయిల్‌కి మద్దతు ఇవ్వటం బీజేపీ తప్పు అన్నారు. విదేశాంగ విధానం పూర్తిగా తప్పు అని పేర్కొన్నారు. దేశంలో నిత్యావసర ధరలు భారీగా పెరిగాయన్నారు. జీఎస్టీ ద్వారా రాష్ట్రాల ఆదాయాన్ని కేంద్రం దోచుకుంటోందన్నారు.?

# బీజేపీకి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా

## 27న కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటన

హైదరాబాద్: బీజేపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కమలం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకోబోతున్నట్లు అధికారికం గా ప్రకటించారు. రాజీనామా అనంతరం మొదటిసారి మొయినాబాద్‌లోని తన ఫామ్‌హౌస్ వేదికగా మీడియా మీట్ నిర్వహించి.. అసలు తాను రాజీనామా ఎందుకు చేయాల్సి వచ్చింది..? ఎందుకు కాంగ్రెస్‌లోకి మళ్లీ ఎందుకు చేరాల్సి వచ్చిందనే విషయాలను నిశితంగా వివరించారు. ఇదే మీడియా ముఖంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గురించి కూడా మాట్లాడారు.

అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో 27వ తేదీన కాంగ్రెస్‌లో చేరుతున్నాను. మునుగోడు, ఎల్బీ నగర్ టికెట్ ఇస్తానని బీజేపీ చెప్పింది. బీజేపీకి నేను పనికి రాను అని అధిష్టానానికి చెప్పాను. నాకు టికెట్ వద్దని అధిష్టానానికి స్పష్టంగా చెప్పాను. టికెట్ కోసం కాంగ్రెస్‌లోకి రావడం లేదు. రాష్ట్రంలో నియంత పాలన పోవాలంటే కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలి. నేను ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అయ్యాను..ఇంకేం పదవులు కావాలి నాకు..?. బీజేపీ-బీఆర్ఎస్ ఒకటే. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా అంటే ఇప్పటికీ గౌరవం ఉంది. కాంగ్రెస్ మహా సముద్రం. బీజేపీలోనే ఉందా లని నిన్నటి వరకు అనుకున్నాను. సర్వేల్లో ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారని తేలింది. ప్రజల మనిషి ని కాబట్టి ప్రజలు చెప్పినట్టే వింటాను అని రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు.

రాజగోపాల్‌రెడ్డి పార్టీలోకి వస్తానంటే ఒక మెట్టు దిగుతా అని రేవంత్‌రెడ్డి చాలా సార్లు అన్నారు.నా జీవితంలో ఇది అతిపెద్ద నిర్ణయం. రేవంత్ నాకేమైనా శత్రువా?. కొన్ని సందర్భాల్లో భేదాభిప్రాయాలు ఉంటాయి. పీసీసీ పదవి శాశ్వతం కాదు. మునుగోడులో గెలిచామని బీఆర్ఎస్ వాళ్ళు చెప్పుకొగలుగుతున్నారా?. కేసీఆర్‌ని తప్పుకుండా జైలుకు పంపుతాం' అని రాజగోపాల్ చెప్పుకొచ్చారు.



'కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశిస్తే గజ్వేల్‌లో కేసీఆర్ పై పోటీ చేస్తాను. కేసీఆర్‌కు దమ్ముంటే మునుగోడులో పోటీ చేసి గెలవాలని సవాల్ విసురుతున్నాను. అధిష్టానం అవకాశం ఇస్తే కేసీఆర్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తాను. నా జీవిత ఆశయం కేసీఆర్‌ను గద్దె దించడమే. దుబ్బాక, హుజూరాబాద్ ఫలితాలు చూసి బీజేపీ పై అప్పట్లో నమ్మకం కలిగింది. కేసీఆర్‌ను ఓడించాలంటే బీజేపీనే సరైన ప్రత్యామ్నాయం అని భావించి ఆ పార్టీలో చేరాను. అయితే తర్వాత ఆ పార్టీ తీసుకున్న కొన్ని నిర్ణయాల కారణంగా బీజేపీ, కేసీఆర్ ఒక్కటే అనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడింది. బీజేపీ నాయకత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల కారణంగా ప్రజల్లో నమ్మకం పోయింది. అందుకే కేసీఆర్‌ను ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్‌లో చేరుతున్నా. చిల్లిగవ్వలేని కేసీఆర్ ఇప్పుడు లక్షల కోట్లు దోచుకున్నాడు. కేసీఆర్ మొహంలో రక్తం లేదు. ఓడిపోతామనే భయం కేసీఆర్‌లో కనిపిస్తోంది. ఉద్యమంలో పని చేసిన వాళ్ళని కలిసి తప్పు చేశామని కాళ్ళు పట్టుకుంటున్నారు. బావ బామ్మర్దులు కలిసి చిన్న చిన్న నాయకులను కూడా కొనే ప్రయత్నం చేస్తున్నారని కేసీఆర్‌పై రాజగోపాల్ విమర్శల వర్షం కురిపించారు.

---

## టీడీపీ నేతలపై పోలీస్ కేసులు

గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నేతలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. 23వ తేదీన (సోమవారం) టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద జరిగిన 'జగనాసుర దహనం'లో పాల్గొన్న టీడీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. సీఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేసిన వారిపై అరండల్‌పేట పోలీసులు కేసులు నమోదుచేశారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలు అంతం కావాలని, సైకో పోవాలని సోమవారం రాత్రి ముమ్మిడివరం పోలమ్మ చెరువుగట్టున ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ అధ్యక్షుడు తాడి నరసింహారావు ఆధ్వర్యంలో జగనాసుర దహన కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలను దహనం చేసి సీఎం జగన్‌కు, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అర్థాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణకుమార్, నడిమింటి సూర్య ప్రభాకరం, దంగేటి శ్రీనివాస్, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, వీళ్ల వీరాస్వామి నాయుడు, కురసాల శివ, మెండికమల, యాళ్ల ఉదయ్, రంకిరెడ్డి రాంబాబు, తాడి జానకీరామ్, బొంతు నాగరాజు, ఇసుకపల్ల వెంకటేశ్వరరావు, కుంచనపల్లి సురేష్, మునుకోటి ఏసుబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

---

## టీడీపీ చేపట్టిన నీరు - చెట్టు కార్యక్రమం రైతులకు వరం

**ప్రజా రక్షణ యాత్ర చేపట్టిన ఏలూరి సాంబశివరావు**



పర్చూరు (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు ప్రణాళికతో చేపట్టిన నీరు-చెట్టు కార్య క్రమం రైతులకు వరం అని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మన పల్లెకు - మన ఏలూరి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గన్నవరం గ్రామంలో ప్రజా రక్షణ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ హయాంలో గ్రామంలో రూ.20 లక్షల నిధులతో ఆధునీకరణ చేసిన న ల్లగుంట, ఊర చెరువులను ఏలూరి పరిశీలించారు. చెరువులలో నీళ్లు సమృద్ధిగా ఉండ డంవల్ల మిరప పంటలను పండిస్తున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఏలూరి రైతులతో కలిసి మిరప పంటలను పరిశీలించారు. రైతుల కోసం 24 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నల్లకుంటను అభివృద్ధి చేయడంతో గన్నవరం, బొబ్బేపల్లి రైతులు 500 ఎకరాల్లో మిరప, మొ క్కజొన్న, పొగాకు, జూట్ దాదాపు రూ.10కో ట్ల విలువైన పంట ఉత్పత్తులను పండిస్తున్నారన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ఏలూరి మాట్లాడారు. ఈ గ్రామంలో అధికార పార్టీ వారు టీ డీపీ మద్దతు దారులకు చెందిన 212 ఓట్లను తొలగించారని ఇది అధికార మదానికి నిదర్శన మన్నారు. వైసీపీ నేతల కుట్రలకు నలుగురు పోలీస్ అధికారులు, 12 మంది బీఎల్వోలు బలయ్యారని ఏలూరు గుర్తు చేశారు. ఇకనైనా వైసీపీ ఉచ్చులో అధికారులు పడవద్దని, నిజాయితీగా మీ విధులు మీరు నిర్వర్తించుకోవాలని ఏలూరు కోరారు.

---

## 47 రోజులైన పైసా అవినీతి నిరూపించలేకపోయారు

**సైకిల్ యాత్ర చేపట్టిన బాపట్ల టీడీపీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ**

47 రోజులైన ఇప్పటి వరకు ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిందని నిరూపించలేకపోయిందని, ఆధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా ఇరికించి ప్రభుత్వం ఇబ్బం దులకు గురిచేస్తోందని బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నిజం గెలవాలి - సైకిల్ యాత్ర కర్లపాలెం మండలం ఎంవి రాజుపాలెం పెట్రోల్ బంక్ వద్ద నుండి ప్రారంభమై సత్యవతిపేట వరకు నిర్వహించారు. మార్గమధ్యలో బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబుని 47 రోజులుగా వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోంద న్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల తర్వాత స్కిల్ డెవలప్మెంట్‌లో జగన్మోహన్ రెడ్డి నెంబర్ వన్ అవార్డు తీసుకున్నది మరిచిపోయారా? 47 రోజులు గడుస్తున్న చంద్రబాబుపై ఏ ఒక్క కేసు కూడా నిరూపించలేకపోయారని అన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అక్రమ కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు.

---

# వంజంగిలో మేఘాల కితకితలు.. పర్యాటకుల సందడి

## పర్యాటకులతో నిండిపోయిన కాటేజీలు | లంబసింగి, పాడేరు, బొర్రా గుహలకు తాకిడి

అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో పర్యాటక ప్రాంతాలు సందడిగా మారాయి. ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో మంచు మేఘాలు ఆ ప్రాంతాలపై అందమైన దుప్పటిలా పరుచుకున్నాయి. దసరా సెలవులు కావడంతో పర్యాటకుల రాక కూడా ఎక్కువగానే ఉంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గిపోయాయి. 16 డిగ్రీలు, అంతకంటే తక్కువకు పడిపోయాయి. దట్టమైన మేఘాలు ఏజెన్సీ పల్లె ప్రాంతాలపై దుప్పటి మాదిరిగా పరుచుకున్నాయి.

పాడేరు సమీపంలోని వంజంగి వ్యూ పాయింట్, లంబసింగి ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంది. వంజంగి వ్యూపాయింట్ నుంచి కిందకు చూసినప్పుడు ఆ ప్రాంతమంతా మేఘాల దుప్పటి పరుచుకున్నట్టు వాతావరణం కనిపిస్తోంది. వంజంగిలో 30 ప్రైవేటు కాటేజీలు ఉండగా, అన్నీ పర్యాటకులతో నిండిపోయాయి. లంబసింగిలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి విభాగానికి చెందిన 15 కాటేజీలు ఉన్నాయి. 100కు పైగా ప్రైవేటు కాటేజీలు ఉన్నాయి. ఇవన్నీ పర్యాటకులతో పూర్తిగా నిండిపోయినట్టు వాటి నిర్వాహకులు తెలిపారు.

ఏటా నవంబర్ లో కనిపించే వాతావరణం ఈ ఏడాది ముందుగానే వచ్చేసినట్టు స్థానికులు చెబుతున్నారు. వంజంగి ప్రాంతానికి రోజూ 5,000 మంది వరకు పర్యాటకులు వస్తున్నారు. రాత్రికి కాటేజీల్లో బస చేసి ఉదయమే సూర్యోదయం చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సముద్ర మట్టానికి వంజంగి ప్రాంతం 3,400 అడుగుల ఎత్తులో ఉంది. విశాఖపట్నం నుంచి 3 గంటలు ప్రయాణిస్తే (100 కిలోమీటర్లు) ఇక్కడకు చేరుకోవచ్చు. ఇక్కడి నుంచి పాడేరు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. బొర్రా గుహల వద్ద కూడా సందడి నెలకొంది. మంగళవారం 4,000 మంది దర్శించారు.



# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై 43వ రోజూ కొనసాగిన నిరసనలు





అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ టీడీపీ శ్రేణుల నిరసనలు 43వ రోజూ కొనసాగాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ పల్లగిరి కొండపై పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతల బృందంతో కలిసి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడుకు మద్దతుగా పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో కోర్టు ఎదుట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ అరిమిల్లి రాధాకృష్ణ నిరాహార దీక్ష చేపట్టారు. సత్యసాయి జిల్లాలో నియోజకవర్గ కేంద్రమైన పుట్టపర్తిలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ చంద్రన్నకు మద్దతుగా రోడ్లను శుభ్రం చేస్తూ నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గానికి చేరుకోగా కనిగిరి టీడీపీ కార్యాలయంలో దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ ఉగ్ర నరసింహ రెడ్డి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. విజయవాడలో మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ఆధ్వర్యంలో సైకో పోవాలి, సైకిల్ రావాలంటూ వినూత్న కార్యక్రమం నిర్వహించారు. దసరాలో రాక్షస సంహారం జరిగినట్లుగా ఏపీలో రాక్షస పాలనను తరిమి కొట్టాలంటూ సైకో పాలన పేరుతో ఉన్న కరపత్రాలను దగ్ధం చేసి నిరసన తెలిపారు.

















# ఏం ఉద్ధరించారని సామాజిక, సాధికార బస్సు యాత్ర?

నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరించేందుకు సామాజిక సాధికార బస్సు యాత్రను రూపొందించింది జగన్‌రెడ్డి ప్రభుత్వం. కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఏం ఉద్ధరించారో సమాధానం చెప్పి బస్సుయాత్ర చేస్తే బాగుంటుందని ఆయా వర్గాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాలకు అన్ని రకాలుగా అన్యాయం చేసిన జగన్ ప్రభుత్వానికి బస్సు యాత్ర చేసే అర్హత ఉన్నదా అని నిలదీస్తున్నారు. నాలుగున్నరేళ్లుగా వెనుకబడిన సామాజిక వర్గాలను అన్ని రకాలుగా అణగదొక్కినందుకు ఇప్పుడు బస్సు యాత్ర పేరిట ఉద్ధరించామని మభ్యపెట్ట దానికి సామాజిక సాధికార బస్సు యాత్ర చేపట్టారా అంటున్నారు. సామాజిక వర్గాలకు ద్రోహం చేసిన జగన్‌రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్ర చెయ్యడం ఏమిటని సామాజిక వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. సామాజి న్యాయం పాటించి పదవులు ఇచ్చానని గొప్పలు చెప్పుకొవడానికి, అబద్దాలతో మరో సారి నయవంచన చెయ్యడానికి బస్సుల్లో బయలు దేరారు జగన్ గ్యాంగ్. కావునా సామాజిక వర్గాల వారు అప్రమత్తంగా ఉండాలి. తస్మాత్ జాగ్రత్త? అబద్దాలు నమ్మితే ఇంతే సంగతులని గుర్తించాలి. సామాజిక న్యాయం ముసుగులో కీలక మైన పదవులు రెడ్లకే ఇచ్చి రెడ్డి రాజ్యం స్థాపించారు. ఇది ప్రజాస్వామ్యమా? రెడ్డి స్వామ్యమా? అన్నవిధంగా నియామకాలు చేశారు. పదవులన్ని రెడ్లకే ఇచ్చిరాష్ట్రాన్ని రెడ్డి అండ్ కో ప్రవేట్ లిమిటెడ్‌గా మార్చారు. ప్రభుత్వ అవినీతి. అక్రమాలు, బయటికి రాకుండా నామినేట్ పదవులు.ఉన్నత ఉద్యోగాల్లోను వారికే అవకాశం ఇచ్చారు. ఒకే సామాజిక వర్గానికే పదవులు ఇవ్వడమే మీరు చెప్పే సామాజిక సాధికారతనా? జగన్ గెద్దెనెక్కాక రాష్ట్రంలో సామాజిక సాధికారత పూర్తిగా అటకెక్కింది. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు ఉండాల్సిన 34 శాతం రిజర్వేషన్లను 24శాతానికి పరిమితం చేసి వేలమంది బీసీలకు రాజకీయ అవకాశాలు లేకుండా చేసి బీసీల పట్ల దారుణంగా వ్యవహరించారు. వారికి రిజర్వేషన్లు తగ్గించడం వల్ల 140 వెనుక బడిన కులాలకు అన్యాయం జరిగింది. ఎన్నడూ లేని విధంగా బీసీలకు రాజకీయంగా అణగదొక్కే చర్యకు పూనుకున్నారు. కులం పేరున రాజకీయాలు నడిపి అధికారం చేజిక్కించుకొన్న రాజకీయ పార్టీ వైసీపీ. అన్నీ కులాలకు ముఖ్యమంత్రి అన్నవిషయం మర్చిపోయి ఒక కులానికే ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు. 2500 మందికి కీలక పదవులు ఇచ్చి రెడ్డివారినే దొడ్డవారిగా నియామకాలు చేసిన జగన్ రెడ్డి బిసిలకు నాలుగు పదవులు ఇచ్చి సామాజిక సాధికార బస్సు యాత్ర చేయ్యడం సిగ్గుచేటు.బడుగు, బలహీన వర్గాల ద్రోహి అయిన జగన్‌కు సామాజిక, సాధికార బస్సుయాత్ర చేసే అర్హత వున్నదా? అది సామాజిక సాధికార బస్సు యాత్ర కాదు. బడుగు,బలహీన వర్గాల వర్గాలపై దండయాత్ర అవుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సబ్‌ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు జగన్ దారి మళ్లించి దోచుకొన్న ఘనుడు జగన్. ఈ వర్గాలకు ఉన్నత విద్య, విదేశీ విద్య అందకుండా చేశారు.

మంత్రి పదవులతో సామాజిక న్యాయం, దిశ యాప్‌తో మహిళలకు రక్షణ, సచివాలయ ఉద్యోగాలతో యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన వంటివి ప్రచార పటాటోపానికే పనికొస్తాయి. రాష్ట్రాభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని, సామాజిక న్యాయాన్ని గాలికి వదిలేసింది జగన్ ప్రభుత్వం. ఆర్టీసీ, అప్కాబ్, పరిశ్రమల వంటి క్లిష్టమైన, కీలకమైన బాధ్యతలు మాత్రం తన సామాజిక వర్గం వారికి అప్పగించారు. ఆ కార్పొరేషన్లు, సంస్థల చైర్మన్లుగా వారినే నియమించారు. కానీ కార్పొరేషన్లు ఉన్నట్లు కూడా ఎవరికీ తెలియని, ఉన్నా ఎక్కడున్నాయో తెలియని, పేరుకు మాత్రమే ఉన్న కార్పొరేషన్లను ఏరి కోరి బీసీలు, ఎస్సీలకు అప్పగించారు. ఆర్థికంగా పరిపుష్టమైన, బాధ్యతల పరంగా కీలకమైన కార్పొరేషన్లకు మాత్రం సీఎం జగన్ సొంత సామాజిక వర్గానికి చెందిన వారిని అధ్యక్షులుగా నియమించారు. పని లేని,పనికిమాలిన కార్పొరేషన్ల పదవులను ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాలకు అప్పగించి, విలాసమైన భవనాలు, నిధులు, కార్లు, సిబ్బంది ఉన్న నామినేటెడ్ పోస్టులను రెడ్లకు కట్టబెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించిన కార్పొరేషన్లకు ఆ కులాల వారినే అధ్యక్షులుగా, డైరెక్టర్లుగా నియమించక తప్పదు. కానీ రెడ్డి సామాజిక వర్గానికే గొప్ప పదవులు. ఏపీఐఐసీ, ఫైబర్‌నెట్, డిజిటల్ కార్పొరేషన్, ఆర్టీసీ, ఏపీఎంఎస్ఐడీసీ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, పౌరసరఫరాల కార్పొరేషన్, సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్, అప్కాబ్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్పోర్ట్సు అథారిటీ, ఏపీ మార్క్‌ఫెడ్, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్. ఇవన్నీ రాష్ట్రస్థాయిలో బలమైన, కీలకమైన కార్పొరేషన్లు. వీటన్నింటినీ జగన్ సొంత సామాజికవర్గానికి చెందిన నేతలకు మాత్రమే అప్పగించారు. బీసీల్లోని 139 కులాల కోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. వీటన్నింటినీ విజయవాడ గొల్లపూడిలో ఒక అపార్ట్‌మెంట్ తీసుకుని, అందులో నింపేశారు. ఐదారు కార్పొరేషన్లకు కలిపి ఒక అధికారిని నియమించి ఒకరో ఇద్దరో ఆఫీసు సిబ్బందిని కేటాయించారు. నవరత్నాల కింద తమ కులం వారికి జరిగిన లబ్ధిని లెక్కేయడమే ఆ కార్పొరేషన్ల బాధ్యత. అంతే తప్ప, నిధులూ లేవు, విధులూ లేవు. ఒక్క లబ్ధిదారుడిని ఎంపిక చేసే అధికారం కూడా వీటికి లేదు. దీంతో ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు నెలకోసారి కూడా అటు వైపు రావడంలేదు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ, రెల్లి అనే కార్పొరేషన్లుగా విడగొట్టింది. వీటి పరిస్థితి కూడా అంతే చెయ్యడానికి పని లేదు. పైసా డబ్బులూ వుండవు. గతంలో ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.1500 కోట్ల వరకు నిధులు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎస్టీ, మైనారిటీ, క్రిస్టియన్ కార్పొరేషన్లదీకూడా అదే పరిస్థితి. తెలుగుదేశం హయాంలో ఆయా కులాల కార్పొరేషన్ల చైర్మన్లకు గౌరవ వేతనంతోపాటు కారు, వసతి, అలవెన్సుల కింద ప్రతినెలా రూ.2లక్షలకు పైగా చెల్లించేవారు. వైసీపీ సర్కారు ఈ మొత్తాన్ని చైర్మన్‌కు రూ.80వేలు, డైరెక్టర్లకు రూ.30వేలు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకొంటున్నది.

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటినుంచీ దళితులు, బీసీలు, మైనారిటీలపై దాడులు నిత్యకృత్యంగా మారాయి. ఆయావర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అణగదొక్కిన వారు కొద్ది మందికి మంత్రి పదవులిచ్చి ఆయా వర్గాల అందరికి సామాజిక న్యాయం చేసినట్లు,వారిని ఉద్ధరించినట్లు ప్రచారం చేసుకొంటున్నారు. దళిత మంత్రులు ఎవరైనా సరే స్వేచ్ఛగా, సొంతంగా నిర్ణయాలు తీసుకొనే పరిస్థితి లేదు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వై.వీ. సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్లు ఆడమన్నట్లు ఆడే తోలు బొమ్మలుగా మిగిలిపోయారు. కేబినెట్‌లోని ఏమంత్రికి స్వేచ్ఛగా నిర్ణయం తీసుకొనే అధికారం లేదు. సొంత నిర్ణయాలు తీసుకోలేని మంత్రులు దళితులు, బీసీలు, మైనారిటీలకు న్యాయం ఎలా చెయ్యగలరు? కనీసం వారి శాఖలకు సంబంధించిన అంశాలుపై కూడా స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోలేరు. బీసీ, ఎస్సీ మంత్రులను డమ్మీలను చేసి అసెంబ్లీలో, బయట తనకు భజన చేయించుకొంటున్నారు జగన్. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు 4 కోట్లమంది ఉంటే, ఎవరికో పది మందికి మంత్రిపదవులు ఇచ్చి, ఆయా వర్గాలను ఆదుకుంటున్నానని ముఖ్యమంత్రి బిల్డప్ ఇవ్వడం సిగ్గుచేటు. సామాజిక న్యాయం పేరుతో మంత్రులు బస్సుయాత్ర చేస్తే సామాజిక న్యాయం జరుగుతుందా? నవరత్నాలు అమలు చేస్తున్నామని చెబుతూ ఎస్సీ, ఎస్టీలకే పరిమితమైన 28 సంక్షేమ కార్యక్రమాలను అటకెక్కించింది. విదేశీవిద్య, విద్యోన్నతి, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, కల్యాణ కానుక, కులాంతర వివాహాల ప్రోత్సాహకాలను ప్రభుత్వం రద్దు చేసింది. ఇక, అన్ని వర్గాల్లోని లబ్ధిదారులకు మేలు చేసే సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలను అటకెక్కించింది. గత ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలోనూ రూ.5 కోట్లతో అంబేద్కర్ భవనాలను నిర్మించేందుకు ప్రయత్నిస్తే వైసిపి ప్రభుత్వం రద్దు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామ, పట్టణాల్లో సొంత ఇల్లు లేనివారికి లక్షలాది ఇళ్లు మంజూరయ్యాయి. వాటిని కూడా వైసీపీ రద్దు చేసింది. ఫలితంగా ఆయా ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీలు తీవ్రంగా నష్టపోయారు. ఇదిలావుంటే, అప్పటికే ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసిన వారికి ప్రభుత్వం బిల్లులు కూడా పెండింగ్‌లో పెట్టింది.

జీవోనెం-217తో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మంది మత్స్యకారుల్ని రోడ్డున పడెయ్యడం సామాజిక న్యాయమా ? స్థానికసంస్థల్లో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 34శాతం నుంచి 24శాతానికి తగ్గించడంతో బీసీలు 16,800లకు పైగా స్థానిక పదవుల్నికోల్పోవాల్సి రావడం సామాజిక న్యాయమా? ఇంత జరిగితే బీసీ మంత్రులుగా వున్నవారు ఎప్పుడైనా ముఖ్యమంత్రిని ప్రశ్నించారా? ఈ ప్రభుత్వం రూ.18,226కోట్ల బీసీ కార్పొరేషన్ నిధులను, రూ.6,320కోట్ల ఎస్సీ కార్పొరేషన్ నిధులను, రూ.1473 కోట్ల మైనారిటీ కార్పొరేషన్ నిధుల్ని దారిమళ్లించిన జగన్ ప్రభుత్వం సామాజిక సాధికార బస్సు యాత్ర అంటూ వూరేగడం సిగ్గుచేటు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధికి ఉపయోగించాల్సిన కార్పొరేషన్ నిధుల్ని ముఖ్యమంత్రి తనసొంత అవసరాలకు వాడుకుంటుంటే ఆయావర్గాల మంత్రులు, ప్రజాప్రతినిధులు ఎందుకు ప్రశ్నించడం లేదు? దళిత, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 18వేల ఎకరాలను వైసీపీప్రభుత్వం ఇళ్ల పట్టాలపేరుతో బలవంతంగా వారి నుంచి గుంజుకొన్నది నిజం కాదా? స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో దళితులు, బీసీలు, మైనారిటీలపై జగన్ ప్రభుత్వంలో జరిగినన్ని దాడులు, వేధింపులు ఎక్కడైనా జరిగాయా? సామాజిక విద్రోహానికి పాల్పడుతూ, మంత్రులు బస్సులెక్కి సామాజిక, సాధికారత అంటూ బస్సు యాత్ర చెయ్యడం మోసం చెయ్యడం కాదా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలపై పెద్దపెద్ద మాటలు మాట్లాడిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక యువతకు ఎన్ని ఉద్యోగాలిచ్చారు? ఏటా విడుదలచేస్తానన్న జాబ్ క్యాలెండర్‌కి దిక్కులేదు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ, పోలీస్ నోటిఫికేషన్లు, ఇతర ఖాళీలు భర్తీచేయకుండా దళిత, బీసీ, మైనారిటీ వర్గాల యువత జీవితాలతో జగన్ ప్రభుత్వం ఆటలాడుతున్నది. దళిత, బీసీ, మైనారిటీ యువతకోసం చంద్రబాబు అమలుచేసిన విదేశీవిద్య, (రూ.10లక్షల ఆర్థిక సాయం) విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలు ఏమయ్యాయో జగన్ ప్రభుత్వం మంత్రులకు తెలియదా? ఉచితంగా ఐఏఎస్, ఐపీఎస్, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణపొందే దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థులను రోడ్డున పడవేశారు. తెలుగుదేశం ప్రభుత్వం 16లక్షలమంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తే, జగన్మోహన్ రెడ్డి ఆసంఖ్యను 10లక్షలకు కుదించాడు. నాడు-నేడు పేరుతో రాష్ట్ర విద్యారంగాన్ని భ్రష్టుపట్టించి, దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైనవిద్యను దూరం చేయడమేనా మీరు చెబుతున్న సామాజిక సాధికారతనా? దళిత, బీసీ, మైనారిటీ యువతను అటువిద్యకు, ఇటు ఉపాధికి దూరంచేయడమేనా జగన్ రెడ్డి చెప్పే సామాజిక, సాధికారత అని ఆయా వర్గాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న యూనివర్శిటీల్లో దాదాపు 10యూనివర్శిటీలకు వైస్ ఛాన్స్ లర్లుగా జగన్ సామాజిక వర్గం వారే ఉన్నారు.

ఇతర వర్గాలవారు విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్స్ లర్లుగా మీకు పనికిరారా? ప్రభుత్వ సలహాదారుల్లో ఎంతమంది బీసీలు, ఎస్సీ,ఎస్టీలు, మైనారిటీలు ఉన్నారు? సామాజిక సాధికారత అంటున్న వారు ప్రాధాన్యత వున్న సలహా దారులు బిసిలను,ఎస్సీలను ఎందుకు పెట్టుకోలేదు. మొత్తం 42మంది సలహాదారులుంటే, వారిలో 35మంది రెడ్డివర్గం వారే వున్నారు. ప్రభుత్వానికి సలహాలివ్వడానికి బీసీలు, దళితులు పనికిరారా? తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో టీటీడీ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వడం జరిగింది. జగన్ రెడ్డి టీటీడీబోర్డ్ మొత్తాన్ని తన సామాజిక వర్గంతో నింపారు. సామాజిక, సాధికార బస్సు యాత్ర పేరుతొ దళిత, బీసీ, మైనారిటీ వర్గాలను మోసం చేయాలని చూస్తున్న జగన్ దగా సామాజిక,సాధికారత రాజకీయాన్ని అన్ని వర్గాలు కూడా అర్థం చేసుకోవాలి. సామాజిక, సాధికారత అన్న మాటకు అర్థం తెలియని జగన్ గ్యాంగ్ సామాజిక సాధికారత అంటూ దగా రాజకీయానికి పూనుకొన్నారు. జగన్ సామాజిక, సాధికారత పేరుతో రాజకీయ డ్రామాలతో రక్తికట్టిస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా దళితులు, బీసీలు, మైనారిటీలకు జగన్ చేసింది శూన్యం. సామాజిక సాధికారత ముసుగులో తన రాజకీయ అవసరాలు తీర్చుకొనేందుకు జగన్నాటకం ఆడుతున్నారు. ఎన్నికలు వస్తున్నాయని కులాల కుంపట్లు రగులుస్తున్నారు.బీసీలకు పది పనిలేని పదవులు ఇచ్చి సామాజిక న్యాయం పేరుతో వారిని దగా చేస్తున్నారు. కావునా సాజిక న్యాయం అంటూ నయ వంచన చేస్తున్నారు జగన్ .

# తల్లిని, చెల్లిని తరిమేసినోడికి ప్రజలో లెక్కా?

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి గడ్డి పెట్టండి - కొడాలి నాని వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన దేవినేని ఉమ




ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): తల్లిని, చెల్లిని తరిమేసినోడికి ప్రజలో లెక్కా? సిగ్గులేని జగన్ రెడ్డి వేసే ముష్టి కోసం కొడాలి నాని లాంటి నీచులు ఇష్టానుశారంగా వాగడం దారుణమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 41వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సందర్శించి దీక్ష లో కూర్చున్న వారికి సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా 'నిజం గెలవాలి' పేరుతో భువనేశ్వరి అమ్మగారు చేపట్టిన యాత్రపై కొడాలి నాని చేసిన వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందించారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన మాట్లాడుతూ... ఆనాడు జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేసి సిబిఐ వాళ్ళు తీసుకెళ్తుంటే.. కుటుంబ సభ్యులంతా సోకాలు పెట్టారు ఓదార్పు యాత్రలు చేశారు. వాడొక పశువు కొడాలి నాని.. పశువుతో కూడా పోల్చకూడదు క్రూర మృగం విశ్వాసఘాతకుడు... ఈ సన్నబియ్యం సన్నాసి.. అమ్మ ఎందుకు వచ్చింది ? భార్య ఎందుకు వచ్చింది అని మాట్లాడుతున్నాడు.. దరిద్రుడా! జగన్మోహన్ రెడ్డి తల్లి విజయలక్ష్మి పవిత్ర గ్రంథం పట్టుకుని తిరగలేదా? షర్మిల పాదయాత్రలు చేయలేదా? ఈరోజు తల్లిని వెళ్లగొట్టాడు .. చెల్లిని వెళ్ళగొట్టాడు.. సిగ్గులేని వాడా.. దరిద్రుడా ! ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి పెట్టరా గడ్డి!! ఎవడ్రా సన్నాసి? ఎవడ్రా 420 ? ఎవరి మీద సిబిఐ, ఈడీ కేసులు ఉన్నాయి చెప్పరా బదుద్దాయి! జగన్మోహన్ రెడ్డి వేసే బిస్కెట్లు తిని బూట్లు నాకి.. ఇచ్చే కాంట్రాక్టులకు కక్కుర్తి పడి ఆయన చెప్పినట్టు మాట్లాడుతున్నావు. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం గెలవాలి కార్యక్రమం నారా భువనేశ్వరి చేపడితే నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావ్.. నీ కడుపునిండా అశుద్ధమే ఉంది అని దేవినేని నిప్పులు చెరిగారు.

# 'నిజం గెలవాలి' యాత్రకు విశేష ప్రజాదరణ : మాజీ మంత్రి కోండ్రు



రాజాం చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి బుధవారం చిత్తూరు జిల్లా నుంచి చేపట్టిన 'నిజం గెలవాలి' బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష ప్రజాదరణ అందుతుందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు.

సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏనాడూ చిన్న అవినీతి మరక కూడా అంటని ప్రజా నేత చంద్రబాబు అని అన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసమే చంద్రబాబు నిరంతరం శ్రమించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ఓటమి తథ్యమని అన్నారు, సీఎం జగన్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని చంద్రబాబుపై అక్రమ స్కిల్ డెవలప్మెంట్ కేసుతో పాటు అక్రమ కేసులు వరుసగా బనాయించారని కోండ్రు మండిపడ్డారు. త్వరలో కడిగిన ముత్యంలా చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి చంద్రబాబు వచ్చి నిజం గెలుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సైకో మనస్తత్వం ఉన్న సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలించడం రాష్ట్రప్రజల దౌర్భాగ్యం అన్నారు. అధికారంలోకి చేపట్టిన నాటి నుంచి నేటి వరకు కేవలం కక్షపూరిత ధోరణితోనే పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు వాస్తవమేమిటో అర్థమైందన్నారు. భవిష్యత్తులో ఈ సీఎం జగన్ కు ప్రజలు గుణపాటం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ఓటమి ఖాయమని, రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం అని అన్నారు.

ప్రజల్లో చంద్రబాబుకు ఉన్న ఆదరణ తట్టుకోలేక బాబుపై అక్రమ కేసులు పెట్టారన్నారు.రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి సంక్షేమం అమలు చేయడం కాదు సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తామని ప్రకటించి పేదల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధిని చాటుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఆదుకుని అండగా నిలిచి అభ్యున్నతి వైపు అడుగులు వేయించే శక్తి చంద్రబాబుదన్నారు.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలయ్యిందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి తన అనాలోచిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తూ మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు.జగన్మోహన్ రెడ్డి 2లక్షల 30వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఏమైందని ప్రశ్నించారు. పరిశ్రమలు మౌలిక వసతులు కల్పనలో ప్రభుత్వం వైఫల్యం చెందడం మూలంగా కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేక ఉన్న పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. చంద్రబాబు హయాంలో ఆరు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తెదేపాది.ఈ ప్రభుత్వంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటివరకు 8 సార్లు కరెంటు చార్జీలు పెంచారు. జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో విధ్వంసానికి తెరలేపారు.పాదయాత్రలో ఇచ్చిన మోసపు హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే ప్రజల నడ్డి విరుస్తూ నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెంచేశారు. వ్యవస్థలన్ని నిర్వీర్యం చెయ్యడమే కాకుండా పోలీసులను సీఐడీను అడ్డంపెట్టుకొని అక్రమకేసులు దాడులకు తెరలేపారని కోండ్రు సీఎం జగన్ మోహన్ రెడ్డిపై కోండ్రు మండిపడ్డారు.

## జగన్ జైల్లో ఉన్నప్పుడు విజయమ్మ, షర్మిల ప్రచారం చేయలేదా?

### మండిపడ్డ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర

గుంటూరు (చైతన్యరథం): ఏపీలో బూతుల మంత్రిగా కొడాలి నాని ప్రసిద్ధి చెందారని, నాలుగున్నరేళ్లుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే కాకుండా ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను ఉక్కు పాదాలతో తొక్కేస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ జైల్లో ఉన్నప్పుడు విజయమ్మ షర్మిల ప్రచారం చేశారు. అంటే జగన్ అసమర్థుడని కొడాలి నాని చెప్తారా?. కొడాలి నాని దృష్టిలో జగన్మోహన్ రెడ్డి పనికి రాని వాడు ఇప్పటికైనా తన మనసులో మాటని



నాని బయట పెట్టారు. తనని అర్థాంతరంగా మంత్రి పదవి నుంచి తప్పించారనే బాధ కొడాలి నానికి ఉంది. అందుకే జగన్ పనికిమాలిన వాడని అంటున్నారు. కొడాలి నానికి ఎన్టీఆర్ దేవుడు అయినప్పుడు ఆయన కుమార్తె భువనేశ్వరి దేవత కాదా. చంద్రబాబు లాయర్ల కోసం 35 కోట్లు ఖర్చు పెట్టారంటున్న కొడాలి నాని.. జగన్ 16 నెలలు జైల్లో ఉన్నప్పుడు రూ.4000 కోట్లు ఖర్చు పెట్టారా?. భర్తకు జరిగిన అన్యాయంపై ప్రజల్లోకి వస్తే భువనమ్మను చూసి వైసీపీ నేతలు వణికి పోతున్నారని రవీంద్ర పేర్కొన్నారు.

## జగన్‌కు ధైర్యం ఉంటే దమ్ముగా రాజకీయాలు చేయాలి

### - సవాల్ విసిరిన టీడీపీ నేత జలీల్ ఖాన్



విజయవాడ (చైతన్యరథం): జగన్ సర్కారుపై మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ విమర్శలు గుప్పించారు. జలీల్ ఖాన్ ఆధ్వర్యంలో సైకో పోవాలి, సైకిల్ రావాలంటూ వినూత్న కార్యక్రమం చేపట్టారు. దసరాలో రాక్షస సంహారం జరిగినట్లుగా ఏపీలో రాక్షస పాలనను తరిమి కొట్టాలంటూ సైకో పాలన పేరుతో ఉన్న కర పత్రాలను జలీల్ ఖాన్ దగ్ధం చేశారు. ఒక్క ఛాన్స్ అంటే ప్రజలు నమ్మి ఓట్లు వేశారు. పేద, మధ్య తరగతి ప్రజలను నట్టేట ముంచారు. ఈ సైకో పాలనను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఓటమి భయంతో చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపారు. జగన్‌కు ధైర్యం ఉంటే దమ్ముగా రాజకీయాలు చేయాలి. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు. తప్పకుండా న్యాయం గెలుస్తుంది. చంద్రబాబు బయటకి వస్తారు. వచ్చే ఎన్నికలలో జగన్‌ను తరిమి కొట్టడం ఖాయం అని జలీల్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్రబాబును అరెస్ట్ చేయడం అసాంఘికం

### - టీడీపీ జాతీయనేత కిషోర్ కుమార్ రెడ్డి



చంద్రగిరి (చైతన్యరథం): వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్రబాబు అక్రమఅరెస్ట్ చేయడం, అసాంఘీకమని, న్యాయాన్ని నిర్బంధించడమేనని,తెలుగుదేశంపార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంఛార్జ్ నల్లారికిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఎలాంటి నేర నిరూపణ కాకుండా కేవలం రాజకీయ కక్షతో 46రోజులుగా జ్యుడీషియల్ రిమాండ్ లో ఉంచడం, మోసపూరిత ప్రభుత్వ ఎత్తులను చిత్తుచేసి ఆఖరికి నిజాయితీ గెలుస్తుందని న్యాయస్థానాలపై మాకు నమ్మకంఉందని అన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని చంద్రబాబు పర్యటన సందర్భంగా ఆయన కార్యక్రమానికి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక పీలేరు, పుంగనూరు, మదనపల్లి,తంబళ్లపల్లి నియోజక వర్గాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఏడు వందల మందిపై సెక్షన్ 307 కేసులు నమోదు చేయడం దారుణమని మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డిపై కిషోర్ కుమార్ రెడ్డి విరుచుకుపడ్డారు. రాజకీయంగా ఎదుర్కోలేక టీడీపీ శ్రేణులపై తప్పుడు కేసులు పెట్టడం తగదని హితవుపలికారు.

## జగన్ రెడ్డి దుష్ట పాలనకు చరమగీతం పాడాలి: బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును జగన్ రెడ్డి ప్రభుత్వం అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించిన విషయం తెలుసుకొని తట్టుకోలేక తల్లడిల్లి మృతి చెందిన ప్రవీణ్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి అరాచక పాలను ఎండగట్టేందుకు ఎన్నడూ గడప దాటని నారా భువనేశ్వరి నిజం గెలవాలి అనే కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల ముందుకి వస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ముఖ్యంగా మహిళ నేతలు నడుం బిగించి ముందుకు రావాలని బాధ్యత వహించాలని అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రజలకి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం పార్లమెంటు కార్యాలయం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కళ్ళకు గంతలు కట్టుకొని ఊరేగింపుగా ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ కు గాంధీ విగ్రహం వద్ద మోకాళ్లపై నిలబడి సైకో జగన్ రెడ్డి పాలన పోవాలి జగన్ రెడ్డి అరాచక పాలన అంతం అందించాలి ఎన్నాళ్లు పోలీసులను అడ్డం పెట్టుకొని పాలన చేస్తారు అనే నినాదాలు చేస్తూనిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ భువనేశ్వరి చేపట్టిన ధర్మపోరాటం ప్రకటనతోటే రోజా ఉలిక్కిపడి నోరు అదుపు లేకుండా మాట్లాడుతుందని, మహిళా లోకం సిగ్గుదించుకునే విధంగా రోజా తీరు ఉందని, సభ్య



సమాజం సిగ్గు పడుతుందని రోజాను నాగ జగదీ ఏద్దేవా చేశారు. నిరంకుశ సంకెళ్ల నుండి రాష్ట్రాన్ని రక్షించుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని, కేవలం కక్షపూరితంగా కుట్రలు పన్ని చంద్రబాబు నాయుడు ను ఇరికించారని,మూడు కేసులలో ఎటువంటి ఆధారాలు లేకుండా చట్టంలో లొసుగులను ఉపయోగించుకొని కేసులు బనాయించి 47 రోజులగా జైల్లో పెట్టారని, స్కిల్ కేసు చరిత్ర ఎన్ని మలుపులు తిరుగుతుందో చూస్తేనే జగన్ ప్రభుత్వం దురుద్దేశం అర్థం అవుతుందని నాగ జగదీష్ అన్నారు. చంద్రబాబు ప్రజల ముందుకు స్వరం వినిపించకుండా చేయడానికి జైల్లో బంధించారని కక్ష సాధింపులో భాగంగానే జైల్లో నిర్బంధించి వేధిస్తున్నారని నాగ జగదీశ్ ఆవేదన వ్యక్తపరిచారు. చంద్రబాబు నాయుడు ఏ నేరం చెయ్యలేదని, గతంలో రాజశేఖర్ రెడ్డి అనేక కేసులు పెట్టి కోర్టుల నుండి తిరిగి విత్ డ్రా చేసుకున్నారని, అలాగే విజయమ్మ కూడా సుప్రీంకోర్టు వరకు కేసులు పెట్టి ఏమి సాధించలేక ఉపసంహరించుకున్నారని, మొత్తంగా జగన్ రెడ్డి కుటుంబం 27 కేసులు పెట్టి హైకోర్టు సుప్రీంకోర్టు అన్ని కోర్టులు తిరిగి నేరం రుజువు చేయలేక చేతులెత్తేసి కోర్టుకు క్షమాపణ చెప్పి ఉపసంహరించుకున్న విషయం రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదని, నాడు చరిత్రలో శిశుపాలుడు నూరు తప్పులు చేసి శ్రీకృష్ణుడు ఆగ్రహానికి గురై సుదర్శన చక్రానికి ఆహుతై మరణించారని,అలాగే జగన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాలుగా చేస్తున్నా అరాచకాలను అన్యాయాలను అధర్మాలను, అవినీతిని దోపిడీను, నియంతృత పాలన నుండి విముక్తి కోసం ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాధంశెట్టి నీలబాబు బొలిశెట్టి శ్రీనివాసరావు బోడి వెంకటరావు ధనాల విష్ణు చౌదరి బొడ్డేడ మురళి గుడాల సత్యనారాయణ పూడి త్రినాద్ మల్ల గణేష్ కుప్పిలి జగన్ పెనుమత్స సాయిరాజు వేగి వెంకటరావు పొలిమేర నాయుడు విల్లూరి రమణబాబు బుద్ధ భువనేశ్వర రావ్ ఎర్రంశెట్టి వెంకట్ దాడి కోటి తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పగలరా?



- మండిపడ్డ టీడీపీ నేత వెనిగండ్ల రాము

గుడివాడ (చైతన్యరథం): తన భర్తకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునేందుకు వెళ్తున్న భువనేశ్వరిపై నిందలు వేసిన కొడాలి నానికి పుట్టగతులుండవు అని గుడివాడ టీడీపీ నేత వెనిగండ్ల రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. పనికిమాలిన వాగుడు వాగుతున్న కొడాలి నాని పనైయిపోయిందని, రాష్ట్రంలో విష సంస్కృతి ప్రవేశపెట్టిన వైసీపీ ప్రభుత్వా అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కనీసం పదో తరగతి కూడా పాస్ కాని నాని లాంటి వాడికి హెరిటేజ్ సంస్థ గురించి ఏం తెలుస్తోంది? అని ప్రశ్నించారు. ప్రతి పక్షాలపై నోటికొచ్చినట్లు మాట్లాడే నానికి త్వరలోనే నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, నాలుగున్నరేళ్లగా గుడివాడ అభివృద్ధికి కొడాలినాని ఏం చేశారు? అని ప్రశ్నించారు. వంగవీటి రాధ పెళ్లిలో పవన్ కళ్యాణ్ కరచాలనం కోసం ఏ స్థాయికి దిగజారవో అందరూ చూశారని, నువ్వు పశువని తెలిసినా మానవత్వం ఉన్న పవన్ కళ్యాన్, నాని లాంటి నీచుడుకి కరచాలనం ఇచ్చారని రాము తెలిపారు. నియోజకవర్గంలో రహదారులు అన్ని దారుణం గా మారాయని, రోడ్లపై ఉన్న గోతుల్లో పడి ప్రజలు చనిపోతున్న ఎమ్మెల్యే నానిక కనీసం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. కొడాలి నాని లాంటి రౌడీని గత ఎన్నికల్లో తాము ఎలా గెలిపించామా? అని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. గుడివాడ నాని లాంటి వాడికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు.

# అధికార పార్టీ అరాచకాలపై పోరు

- నియోజకవర్గంలో కార్యక్రమాల్ని వేగవంతం చేయాలి
- పోరుకు సిద్ధం కావాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే గోరంట్ల



రాజమండ్రి రూరల్ (చైతన్యరథం): ప్రజా సమస్యలను గాలికొదిలేసి,ప్రతిపక్ష నాయకులను వేధించడమే లక్ష్యంగా అధికార వైసీపీ పాలన సాగిస్తున్న నేపథ్యంలో టీడీపీ శ్రేణులు ప్రజల్లోకి మరింత విస్తృతంగా వెళ్లి జగన్ ప్రభుత్వ తీరును ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. నేడు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం ముఖ్య నాయకులతో క్లస్టర్,యూనిట్, బూత్ కన్వీనర్లు,మండల పార్టీ ప్రెసిడెంట్లతో, గ్రామ కమిటీ అధ్యక్షులతో గోరంట్ల వారి నివాసం నందు సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో గోరంట్ల భవిష్యత్ కార్యచరణపై పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ ఆయన పార్టీ నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ క్లస్టర్,యూనిట్ ఇంచార్జ్ లు వారి బూత్ కన్వీనర్లుతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించుకోవాలని, మనం ఇప్పుడు చేస్తున్న కార్యక్రమాలు అన్ని కింది స్థాయి వరకు చేరే విధంగా క్లస్టర్ బాధ్యత తీసుకోవాలని భవిష్యత్తుకు గ్యారెంటీ, బాబుతో నేను,బాదుడే బాదుడు కరపత్రాల ను ఇప్పటివరకు 263 బూతులకు గాని 150 బూతులకు పైగా ప్రతి ఇంటింటికి కరపత్రాలును అందించినం దుకు క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జును ఆయన అభినందించారు. మహానాడు వేదిక చంద్రబాబు నాయుదు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ లోని అంశాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ నవంబర్ 1 నుండి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని షెడ్యూల్ వేసుకుని దాని ప్రకారం కొనసాగించాలని గోరంట్ల అన్నారు. ప్రతి ఒక్క బూత్ కన్వీనర్ వారి కింద ఉన్న కుటుంబ సారథులను ఉపయోగించుకుంటూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేయాలని అలాగే బాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించే బాబుతో నేను కార్యక్రమాన్ని ఇంకా కొనసాగించాలని, ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి జగన్ చేస్తున్న అధికార దుర్వినియోగాన్ని, రాక్షస పాలన ప్రజలకు తెలియ జేయాలని గోరంట్ల అన్నారు. టీడీపీకి సంక్షోభం కొత్త కాదని, సైకో జగన్ ఏం చెయ్యలేదు అనేది పార్టీ శ్రేణులు గుర్తించాలని, మొక్కవోని ధైర్యంతో పనిచేయా లని పిలుపుని చ్చారు.త్వరలో జరగ బోయే ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామంలో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీనే అని గుర్తుపెట్టుకుని, జనసైనికుల తో కలిసి పనిచేయాలని గోరంట్ల అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెలుగుబంటి ప్రసాద్, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ,రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్,కడియం మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అన్నందేవుల చంటి,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్,మార్ని వాసుదేవ్,దండమూడి ప్రసాద్,అళ్ల ఆనందరావు, మన్యం నరేంద్ర నాథ్, వాసంశెట్టి నాగేశ్వరావు,ప్రత్తిపాటి రామారావు చౌదరి, పండూరి అప్పారావు, పితాని శివరామకృష్ణ, కామిని భాస్కర్ రావు,బొప్పన నానాజీ,తలారి మూర్తి, శీలం గోవింద్, రొంపిచర్ల ఆంటోనీ దాస్,జాలిది కృపారావు, నిమ్మలపూడి రామకృష్ణ, దార అన్నవరం, ముమ్మిడి దేవి నాగేశ్వరావు,అనసూరి గోవింద్, అన్నం దేవుల రాముడు,కొత్తపల్లి సత్యనారాయణ,మట్టా శ్రీనివాస్,అన్నందేవుల కోదండ రాముడు,వరగోగుల సత్యనారాయణ, కొంబాబత్తుల సూర్య,గోరు నాగేశ్వ రావు, పడమటి ప్రసాద్,ఉండి సత్తిబాబు, శ్రీను, కోరాడ వెంకటేష్,తాడేపల్లి నాగరాజు, కేథారి, గాలి వెంకటేశ్వరావు, గుత్తి సత్యనారాయణ, దొంతం శెట్టి శ్రీనివాస్,కలిదిండి సత్యనారాయణ, సాంబారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విషయంలో నిజమే గెలుస్తుంది

- వైసీపీ పాలనలో ముస్లింలకు ఒరిగిందేమీ లేదు.
- వాస్తవాలు పరిశీలించి టీడీపీకి మద్దతు ఇవ్వాలి
- నియోజకవర్గ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు (చైతన్యరథం) : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను కార్యక్రమాన్ని కందుకూరు పట్టణం 18 వ వార్డు ఉర్దూ పాఠశాల పరిధిలో బుధవారం ఉదయం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గారు, ఇతర నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంచారు. అలాగే స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ 18 వ వార్డులో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని... స్థానికులు దోమలు, విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

వైసిపి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ముస్లిం వర్గానికి జరిగిన మేలు ఏమీ లేదన్నారు. ఏ ఇంటికి వెళ్లినా సమస్యల గురించి చెబుతూ ఆవేదన చెందుతున్నారని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో లాగా ఈ ప్రభుత్వంలో అభివృద్ధి జరగడం లేదని, తమ గురించి స్థానిక ఎమ్మెల్యే పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక యువకులు నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. అందుకు నాగేశ్వరరావు బదులిస్తూ, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఎలాంటి తప్పు చేయకపోయినా చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని, తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న మద్దతును చూసి తట్టుకోలేక స్కిల్ డెవలప్మెంట్ అంశాన్ని తెరపైకి తెచ్చారని నాగేశ్వరరావు విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడుకి అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈసారి కందుకూరు నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు సహకరించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు నగర జయకృష్ణ నాయకులు రావి జాలయ్య, సయ్యద్ జియావుద్దీన్, షేక్ రాహుల్, మహబూబ్ బాషా, గనిపినేని నరసింహారావు, సుభాని, ఫాజిల్, రబ్బాని, బాబు చంటి, సోహెల్, అహ్మద్, మోహిసిన్, ఆరాఫత్, బాబు (బిఎస్ఎన్ఎల్), మహబూబ్ బాషా, కరీముల్లా, యాసీన్, సుల్తాన్, ఫైరోస్, దేవా, నాయకులు చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ రఫీ, షేక్ సలాం, షేక్ రూబీ, సవిడిబోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, అహ్మద్ భాషా, గౌస్ బాషా, షేక్ ఖలీల్, జంపాల శ్రీకాంత్, ముప్పవరపు వేణు, అత్తంటి శివకృష్ణ, గుమ్మా శివ ఇతర నాయకులు పాల్గొన్నారు..

## మీతోనే మేము దేనికైనా... కరపత్రాల పంపిణీ



- టీఎన్ టీయూసీ ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

విజయవాడ (చైతన్యరథం): సిల్క్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని టీఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ మండిపడ్డారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ బుధవారం విజయవాడ పశ్చిమలో 30వ రోజు కండ్రికలో మీతోనే మేము దేనికైనా... కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు సిల్క్ డెవలప్మెంట్లోని వాస్తవాలు తెలియజేస్తూ జగన్‌రెడ్డి అరాచక పాలనను వివరించారు. ఈ సందర్భంగా సుమారు వంద మందితో మిస్‌కాల్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, 64 డివిజన్ ఇన్‌ఛార్జ్ పలగాని శివ, ఎన్టీఆర్ జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, సూరవరపు నాగరాజు, తెలుగు మహిళా అధ్యక్షురాలు తేళ్ల భవాని, సెంట్రల్ నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు అన్వర్, 64 డివిజన్ అధ్యక్షులు ఎస్.కే బాబు, 64 డివిజన్ సెక్రటరీ షేక్ రహీం, ఎస్.కే సత్తార్, గోల్డ్ షాప్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి కేసులో బహిరంగ చర్చకు సిద్ధమా?

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు

చిలకలూరిపేట (చైతన్యరథం): నైపుణ్యాభివృద్ధి కేసులో సకల శాఖల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో సహా వైసీపీ నాయకులు ఎవరితోనైనా బహిరంగ చర్చకు సిద్ధమే అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు సవాల్ విసిరారు. సెప్టిక్‌ట్యాంక్ క్లీన్ చేస్తుండగా చనిపోయిన కార్మికుడికి వచ్చిన పరిహారంలో సగం వాటా అడిగిన నీచుడు అంబటి రాంబాబు అని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తికి పవన్‌కల్యాణ్, లోకేశ్ పేరెత్తే అర్హత ఉందా అని ప్రశ్నించారు. గత సంక్రాంతి రోజు మట్కా గుండాట, ఇతర జూద క్రీడలు ఆడించి డబ్బులు వసూలు చేసింది అంబటి కాదా? అని దుయ్యబట్టారు. వైకాపా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలనూ వదలకుండా డబ్బులు వసూలు చేసిన ఘనుడు కదా అంబటి అని ఎద్దేవా చేశారు కనపర్తి. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని తెలుగుదేశం పార్టీ




కార్యాలయంలో బుధవారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్, నాయకులతో కలిసి కనపర్తి మీడియాతో మాట్లాడారు . మంత్రి అంబటి వ్యవహారశైలి, అవినీతిపై సొంత పార్టీ నాయకులే హైకోర్టును ఆశ్రయించి పిటీషన్ వేసిన సంగతి మరచిపోయారా? అని చురకలు వేశారు. 1989లో ఎమ్మెల్యేగా అయిన తర్వాత మళ్లీ ఎమ్మెల్యేగా గెలవడానికి అంబటికి 30 ఏళ్లు పట్టిందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.

నారా భువనేశ్వరి ఎక్కడా రాజకీయాల గురించి మాట్లాడటం లేదని.. చంద్రబాబు అరెస్టు అక్రమమని, దానిపై న్యాయం పోరాటం చేస్తున్నామనే అమె తెలిపినట్లు కనపర్తి పేర్కొన్నారు. నిజంగా జగన్‌రెడ్డికి దమ్ము ధైర్యం, నీతి నిజాయతీ ఉంటే కోర్టులకెళ్లి విచారణ ఎదుర్కోవాలని సవాల్ చేశారు.

## ఉత్తమ నటుడిగా నిలిచిపోనున్న జగన్ రెడ్డి

- ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం

నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో ఇంటింటికి "బాబుతో నేను" బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మవరం మాట్లాడుతూ.... నవంబర్ 1 నుంచి టీడీపీ - జనసేన ఇంటింటి ప్రచారం, నవంబర్ 3న విజయవాడలో టీడీపీ - జనసేన విస్తృతస్థాయి సమావేశం ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వం రాజకీయ కుట్రతో చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి నేటికి 47 రోజులు గడిచిందని, కోడి కత్తి డ్రామాకు ఐదేళ్లు గడిచిందని అయినా నిందులు మాత్రం ఎవరో తెలియకపోవడం బాధాకరమన్నారు. ఉత్తమ నటునిగా జగన్ రెడ్డి నిలిచిపోతారని కోడికత్తితో పొడిపించుకున్న జగన్ సీఎం అయిపోయారని, పొడిచిన కోడికత్తి శ్రీను జైల్లో మగ్గిపోతున్నాడని అన్నారు. ఉత్తుత్తి గాటుకి కుట్లు వేసిన వైద్యుడు కేబినెట్ ర్యాంక్ పదవి పొందాడని, స్కెచ్ గీసినోడు జెడ్పీ చైర్మన్ దక్కించుకున్నాడని ప్రజలు మాత్రం నట్టేట మునిగిపోయారని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును కరపత్రాల ద్వారా ప్రతి ఇంటికి తెలియజేస్తూ బాబుతో నేను కార్యక్రమం విజయవంతం చేయాలని శ్రేణులకు ధర్మవరం కోరారు. 'నిజం గెలవాలి' పేరుతో చిత్తూరు జిల్లా చంద్రగిరి నుంచి నారా భువనేశ్వరి యాత్ర చేపట్టారని ఈ యాత్రను విజయవంతం చేసి ఆమెకు తోడుగా అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్ , కల్వకుంట భాస్కర్, రెహమాన్, సరోజనమ్మ, పద్మాబాయి, పవిత్ర, మునిశేఖర్, సీమకుర్తి వెంకటేశ్వర్లు ,పూంగవనం శివ, కంచి క్రిష్ణ , పోలినేని నాగేశ్వరరావు, సిద్ధకకాచారి, సుదా, సాయి క్రిష్ణ, చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

- అఖిలపక్ష రైతు సంఘాలు, హైలెవల్ ఛానల్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా
- పంట పొలాలకు సాగునీరు అందించాలని దుగ్గిరాల డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా



దుగ్గిరాల (చైతన్యరథం): పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్ ఎత్తిపోతల పథకానికి వెంటనే నిధులు మంజూరు చేసి పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష రైతు సంఘాలు, హైలెవల్ ఛానల్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దుగ్గిరాల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఇంజనీరు కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. మొదటిగా దుగ్గిరాల టీడీపీ కార్యాలయం నుంచి ఇంజనీర్ కార్యాలయం వరకు సాగునీరు అందించలేని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు రాజీనామా చేయాలంటూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ విద్యావతికి రైతుల పరిస్థితి గురించి వివరించారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడం వలనే పనులు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే నిధులను విడుదల చేసి ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చి సాగు భూమికి 6 వేల క్యూసెక్కుల నీరు అందించాలని, కాల్వలలో పేరుకుపోయిన తూటుకాడ, గుర్రపుడెక్కను తొలగించాలని కోరారు. రైతు సమస్యలను పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్ళి రెండు రోజుల్లో పరిష్కరిస్తామని ఏఈ వై విద్యావతి ఈ సందర్భం గా హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తెలుగు రైతు నాయకులు మాట్లాడుతూ నీరు అందక పొలాలు నెర్రెలిచ్చి ఎండిపోతున్నాయన్నారు.

పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్ ఎత్తిపోతల పథకాన్ని గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తి చేయగా నాలుగున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం 20 శాతం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయలేకపోయిందని ఫలితంగా ఈ ప్రాంతంలో పొలాలకు నీరు అందక ఇబ్బందులు పడుతున్నామన్నారు. సాగునీరు విడుదల చేయకపోవడంతో సుమారు 25 వేల ఎకరాల్లో సాగు ఇబ్బందుల్లో పడిందన్నారు. జలవనరుల శాఖ మంత్రి నోటి పారుదల శాఖమంత్రి అని, తన శాఖపై ఆయనకు ఏ మాత్రం అవగాహన లేదని విమర్శించారు. వైసీపీ పార్టీ పేరులోనే రైతు అని పెట్టుకుంది కానీ ఏ మాత్రం రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో సాగునీటి కొరత ఏర్పడిన సమయంలో అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు అండగా ఉండేవారని అన్నారు. అధికారులు హామీ మేరకు రెండు రోజుల్లో రైతుల సమస్యలను పరిష్కరించకుంటే తదుపరి కార్యచరణ రూపొందించి ఉద్యమిస్తామన్నారు. జనసేన, సీపీఐ, సీపీఎం నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందని విమర్శించారు.

హైలెవల్ ఛానల్ కింద ఉన్నటువంటి 26,232 ఎకరాలలో పంట ఎండిపోతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదన్నారు. జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు రైతు సమస్యలపై తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. పట్టిసీమ, పులిచింతల ప్రాజెక్టుల నుంచి కృష్ణా డెల్టాకు నీరు తీసుకువచ్చి తూర్పు, పశ్చిమ కెనాల్ ఆయకట్టల కింద ఉన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# నారా భువనేశ్వరి యాత్రతో వైసీపీ వెన్నులో వణుకు

- అవినీతి కేసుల్లో జగన్ రెడ్డి కోర్టుకు ఎందుకు దుమ్ము కొడుతున్నాడు?
- ఆ కేసుల్లో నిజం తేలితే.. జగన్ రెడ్డి బతుకంతా చంచల్‌గూడలో చిప్పకూడే
- చంద్రబాబుపై నిందలేస్తే చర్యలు తప్పవన్న వీరంకి వెంకట గురుమూర్తి




పామర్రు (చైతన్యరథం): 2004లో కేవలం కోటి 73లక్షలు మాత్రమే ఆస్తి కలిగి, హైదరాబాద్ ఉన్న ఇల్లు కూడా అమ్ముకునే స్థితిలో ఉన్న జగన్ రెడ్డి నేడు లక్షల కోట్ల ఆస్తికి యజమానిగా అమాంతం ఎలా ఎగబాకారో కొడాలి నాని సమాధానం చెప్పాలి. బెంగళూరు యలహంక ప్యాలెస్, హైదరాబాద్ లోటస్ పాండ్ ప్యాలెస్, తాడేపల్లి ప్యాలెస్, ఇడుపులపాయ ప్యాలెస్, పులివెందుల ప్యాలెస్, చెన్నై ప్యాలెస్, ముంబై ప్యాలెస్, కోల్‌కతా బంగ్లా, కడపలో ప్యాలెస్ ఎక్కడి నుండి వచ్చాయి.? భారతి సిమెంట్స్, సరస్వతి పవర్, సండూర్ పవర్స్, సాక్షి మీడియా కేవలం ఐదేళ్లలోనే ఎలా సంపాదించారో జగన్ రెడ్డి గానీ, వారి తొత్తు కొడాలి నాని గానీ సమాధానం చెప్పగలరా? మీ నాయకుడు వ్యాపారం చేశాడా? వ్యవసాయం చేశాడా? ఎలా సంపాదించాడో చెప్పే దమ్ము నీకుందా కొడాలి నాని. 11సీబీఐ, 8 ఈడీ కేసులతో దేశంలోనే అవినీతి సామ్రాట్‌గా జగన్ రెడ్డి ఉన్నారు. చివరాఖరుకి అవినీతి సొమ్ముతోనే పార్టీ ఏర్పాటు చేశారు.

జగన్ రెడ్డి ఆ కేసుల్లో నిజం గెలవాలని కోరే దమ్ముందా? నిజం గెలవాలని ప్రయత్నిస్తే జగన్ రెడ్డి ఎక్కడుంటాడో తెలిసే మిన్నకుండిపోయారనేది నిజం కాదా? న్యాయాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నారు కాబట్టే.. నారా భువనేశ్వరి గారు నిజం గెలవాలంటూ ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారు. మిస్టర్ కొడాలి నానీ, నీకు గానీ నీ నాయకుడికి గానీ నిజం గెలవాలని కోర్టుకు వెళ్లే దమ్ము ఉందా? చంద్రబాబు నాయుడు తొలిసారి ఎన్నికల్లో నిలబడినపుడే వారి తండ్రి పొలం అమ్మి లక్ష ఇచ్చారు. అది వారి కుటుంబ నేపథ్యం. అవినీతి, క్విడ్ ప్రో కోతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్ రెడ్డితో ఉంటూ నీతి నిజాయితీ అంటూ మాట్లాడితే ప్రజలు చీపుర్లతో కొడతారనే విషయం కొడాలి నాని గుర్తుంచుకోవాలి. లోకేష్ సమర్థుడైతే ఇంట్లో మహిళలు బయటకు ఎందుకు వస్తారని కొడాలి నాని మాట్లాడుతున్నాడని,వైయస్ జగన్ రెడ్డి తల్లి వైయస్ విజయమ్మ చెల్లి షర్మిల పాదయాత్ర చేసి, అన్నకు అండగా నిలబడితే, చెల్లికి వెన్నుపోటు పొడిచి పక్క రాష్ట్రానికి తోలేశాడని, తల్లిని పార్టీ నుంచి బయటికి పంపించిన మోసగాడు మీ నాయకుడు జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. ఆనాడు మీ నాయకుడు జగన్ రెడ్డి తల్లి చెల్లి ఇంట్లో నుంచి బయటకు వచ్చి పూర్తిస్థాయిలో రాజకీయం చేసినప్పుడు మీ నాయకుడు సమర్థుడో, అసమర్థుడో నువ్వే చెప్పాలని అన్నారు. టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తే జగన్ రెడ్డి చెబుతున్న 175 నినాదం టీడీపీ సాధిస్తుందని తెలిసే, వైసీపీ నేతలు పిచ్చి ప్రేలాపణలకు పోతున్నారని వీరంకి వెంకట గురుమూర్తి ఎద్దేవా చేశారు.

## కుట్రలు చేసి అధికారంలోకి వచ్చి.. ఇంకా కుట్రలనే అనుసరిస్తున్న జగన్ రెడ్డి

- పామర్రులో వర్ల కుమార్ రాజా బాబుతో నేను



పామర్రు (చైతన్యరథం): చంద్రబాబు పాలనలో అభివృద్ధిలో అగ్ర స్థానంలో ఉండే రాష్ట్రాన్ని అరాచకంలో అగ్రస్థానంలో నిలిపిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని టీడీపీ పామర్రు ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. మొవ్వ మండలం నిడుమోలు శివారు వీరయ్య లంక లో "బాబుతో నేను" కార్యక్రమం చేపట్టారు. జగన్ రెడ్డి నియంత పాలనకు అంతం పలికినపుడే రాష్ట్రంలోని ప్రజలు సంతోషంగా బతుకుతారు. నాలుగున్నరెళ్ళ పాలనలో రాష్ట్రంలో జగన్ సృష్టించినా విధ్వంసం, ప్రజలని అణచివేసిన విధానాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్ రెడ్డిని తరి మెందుకు ప్రజలంతా సిద్ధం కావాలని కుమార్ రాజా పిలుపునిచ్చారు.

## గిరిజన మహిళలపై వైసీపీ సైకోలు దాడి చేయడం అమానుషం

- టీడీపీ రాష్ట్ర యస్టీ సెల్ అధ్యక్షులు యం. ధారు నాయక్



అమరావతి (చైతన్యరథం): రెండు రోజులు బందీలుగానే ప్రాణం గుప్పెట్లో పెట్టుకుని కాలం వెళ్లదీసిన బాధితులు. తప్పు చేయలేదని పోలీసులకు చెబుదామన్నా మోపిదేవి ఎస్ఐ తమ గోడు వినలేదని ఆవేదనతో తీవ్ర గాయాలతో అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దయనీయ స్థితిలో బాధితులు ఉన్నారని టీడీపీ రాష్ట్ర యస్టీ సెల్ అధ్యక్షులు యం. ధారు నాయక్ మండిపడ్డారు. మోపిదేవి మండలం కే కొత్తపాలెం గ్రామానికి వైసీపీ కి చెందిన మత్తి రాజా బాబు అనే వ్యక్తి తమ ఇంట్లో ఫంక్షన్ ఉందంటూ ఈ నెల 20 వ తేదీన ఇంటి పని చేయాలంటూ అదే గ్రామానికి చెందిన యాచురి దుర్గ, కోనేటి పద్మ, తుమ్మ రమణ అనే గిరిజన మహిళలను పనికి పిలిచి ఇంట్లో దొంగతనం జరిగిందంటూ తప్పుడు నెపం వేస్తూ ముగ్గురు మహిళలపై పైశాచిక దాడి చేశారన్నారు.అందులో ఉన్నటువంటి మైనర్ బాలికను కూడా ఈ ఘటనలో కొట్టారు.ఆ బాలిక తలకు రక్త గాయం ఒళ్లంతా తీవ్ర గాయాలు కావడంతో కేసు అవ్వకుండా తప్పించుకోవాలని ప్లాన్ చేసి బలవంతంగా నేరాన్ని ఒప్పించి ఆ సాక్ష్యంతో మరోమారు పోలీసులతో కొట్టించడం దారుణమన్నారు. యజమాని కొట్టిన దెబ్బలతో ఉన్నవారిని కనీసం కనికరం చూపించకుండా మరో మారు గాయపరిచిన మోపిదేవి పోలీసులు, తలకు గాయమై రక్తం కారుతున్న వైద్యం చేయించని పోలీసులు, అస్పత్రికి వెళితే వారి ఇల్లు తగలబెడతామంటూ మరింతగా భయపెట్టిన యజమాని మత్తి రాజబాబు, దిక్కు తోచక గత్యంతరం లేక గాయాల నొప్పులు భరించలేక ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి వైద్యం మాత్రమే చేయండి కేసు పెడితే మా దొర చంపేస్తాడు అంటూ అస్పత్రి బయట రోడ్డుపై పడుకోవాలని నిర్ణయించుకున్న బాధితులు, స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర యస్టీ సెల్ అధ్యక్షులు యం. ధారు నాయక్ బాధితులను పరామర్శించి జరిగిన అన్యాయాన్ని తెలుసుకుని వారికి ధైర్యాన్ని చెప్పి వైద్య సాయం ఇప్పించడంతోపాటు నేరం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ మచిలీపట్నం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ విజయ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బురక బాలాజీ, గుంటూరు టౌన్ యస్టీ సెల్ అధ్యక్షులు చిమకూరి రవి,జిల్లా ఎస్సీ నాయకులు సిరివెళ్ల పుల్లారావు తండు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 1 నుంచి టీడీపీ - జనసేన ఇంటింటి ప్రచారం

- నవంబర్ 3న విజయవాడలో టీడీపీ - జనసేన విస్తృతస్థాయి సమావేశం
- ఈనెల 29 నుంచి 31 వరకు జిల్లాస్థాయిలో ఆత్మీయ సమావేశాలు
- వైసీపీ ప్రభుత్వం అసూయతో, రాజకీయ కుట్రతో చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించారు
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



మైలవరం (చైతన్యరథం) : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని, యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం నాడు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి 11 క్లస్టర్ 53వ యూనిట్ పరిధిలో టిడిపి జనసేన సంయుక్త అధ్వర్యంలో ఇంటింటికి "బాబుతో నేను" బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చంద్రబాబు అక్రమ అరెస్టును కరపత్రాల ద్వారా గ్రామస్థాయి వరకూ తీసుకెళ్లే విధంగా 'బాబుతో నేను' అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది . 'నిజం గెలవాలి' పేరుతో చిత్తూరు జిల్లా చంద్రగిరి నుంచి నారా భువనేశ్వరి యాత్ర చేస్తున్నారు. చంద్రబాబు అరెస్టు కారణంగా ఆవేదనతో మృతి చెందిన కుటుంబాలను ఆమె పరామర్శించనున్నారు. చంద్రబాబు అరెస్టుతో ఆగిన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నారా లోకేష్ నవంబర్ ఒకటోవ తేదీ నుంచి తిరిగి ప్రారంభించనున్నారు. ప్రజాక్షేత్రంలో న్యాయం కోసం పోరాటం చేయాలి దీంతో పాటు ఓటరు వెరిఫి కేషన, టీడీపీ ఓటర్ల తొలగింపు లేకుండా తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలి. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సాదనాల వెంకటేశ్వరమ్మ, నర్రా వాసు, వడ్లమూడి జగన్మోహన్ రావు, నూతులపాటి వెంకటేశ్వరరావు (నారద), షేక్ కరీముల్లా, ధారావత్ శ్రీను నాయక్, ముమ్మనేని వెంకటేశ్వరరావు, కోగంటి వెంకట సూర్యనారాయణ, వడ్లమూడి చలపతిరావు, సాదనాల ప్రసాదరావు, ఇరుగులపాటి దీలిప్, ఆలూరి హరికృష్ణ చౌదరి (చిన్నా). జనసేన నేతలు కటకం ధర్మారావు, ఎనుమల ఆదినారాయణమూర్తి, నాంచారయ్య, ఏడుకొండలు, కృష్ణారావు, రాంబాబు, శశి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు

### - మొహమ్మద్ నసీర్

గుంటూరు తూర్పు (చైతన్యరథం): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు 23 వ తేదీన విజయదశమి రోజున జగనాసుర దహనం పేరు తో సైకో పోవాలి అంటూ జగనాసుర పోస్టర్లను ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా దహనం చేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ గారితో పాటు యల్లావుల అశోక్, కోనకళ్ల సత్యం, బ్రాహ్మసాని శ్రీను, ఖరీముల్లా,, పఠాన్ జమీర్,నరేంద్ర, జానీ, మొత్తం 8 మంది పై లాలాపేట పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి 143, 144, 341, 290, 186, 188, 285, 504, 350, తొమ్మిది సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.



## గోకవరం మండలం నుంచి వైసీపీకి చెందిన పలువురు గిరిజనులు టీడీపీలో చేరిక

- మీ ప్రధాన సమస్య ఎస్టి సర్టిఫికెట్స్ గెజిట్ నోటిఫికేషన్ తెప్పిస్తా జ్యోతుల నెహ్రూ




జగ్గంపేట (చైతన్యరథం) : స్థానిక రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద గోకవరం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి సలాపు నలమహారాజు, గంగంపాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు కనుసు నూకరాజు దొర అధ్వర్యంలో గంగంపాలెం గ్రామం నుండి యనమదల చంద్రరావు దొర, కోశెట్టి సూరిబాబు, తూవునీ శివ, కిల్లా మహేష్, కొత్తపల్లి కళ్యాణ్, కొత్తపల్లి నాగన్న దొర, సుమారు 25 మంది గిరిజన యువకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు.

ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ కష్టకాలంలో చంద్రబాబు అక్రమ నిర్బంధంలో ఉన్న పార్టీ కోసం మేము కష్టపడతామంటూ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన గిరిజన యువతకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నానని వీరి ప్రధాన సమస్య ఈ ప్రభుత్వంలో ఎస్టి సర్టిఫికెట్లు జారీ చేయడం లేదని ఈ సమస్య వల్ల గిరిజన యువకులకు ఉద్యోగాలు కానీ ఏ విధమైన సంక్షేమ కార్యక్రమాలు కానీ అమల అవటం లేదని ఈ సమస్యను రేపు రాబో యే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఎస్టి సర్టిఫికెట్స్ గెజిటెడ్ నోటిఫికేషన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మంగరౌతు రామకృష్ణ, మారి శెట్టి భద్రం, జీను మణిబాబు, రేఖ బుల్లి రాజు, దాపర్తి సీతారామయ్య, కుంచే రామకృష్ణ, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, కురుమళ్ళ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చివరి ఆయకట్టుకు సాగునీరు అందించి ప్రభుత్వం ఆదుకోవాలి

- సాగునీరు లేక ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి
- కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ప్రతి రైతును ఆదుకోవాలి
- కౌతాళం మండలం పొదలకుంట దగ్గర ఎల్ ఎల్ సి కాలువ ను ఎండిన పంటలను పరిశీలించిన మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి



మంత్రాలయం (చైతన్యరథం): రాష్ట్రంలో మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం రైతులకు ఎందుకు సక్రమంగా సాగునీరు అందించడం లేదు అని కౌతాళం మండలం పొదలకుంట గ్రామం దగ్గర తుంగభద్ర ఎల్ ఎల్ సి సాగునీటి కాలువను చివరి ఆయకట్టకు నీరు అందక ఎండిపోయిన పంటలను మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి పరిశీలించారు వారు పంటలను పరిశీలించి అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే అధికారులు గాని, వైసీపీ ప్రభుత్వ నాయకులు గాని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు అర్థం కావడం లేదని రైతులు చాలా ఖర్చులతో పెట్టుబడి పెట్టి పంట కోత కోసే సమయంలో నీరు లేకపోవడం వల్ల చాలా పంటలు ఎండిపోతుంటే వైసిపి ఎమ్మెల్యే బాలనాగరెడ్డికి కనబడదం లేదా ఎల్ ఎల్ సి అధికారులకు కనపడటం లేదా అని వారు అన్నారు పంట ఎండిపోయి, నష్టపోయిన రైతులకు తక్షణమే వరి రైతులకు ఎకరాకు 50 వేలు, మిరప రైతులకు ఎకరాకు లక్ష యాభై వేలు, పత్తి రైతులకు ఎకరాకు 70 వేలు సహాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే నిలిచిపోయిన సాగు నీటి సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని పాలకుర్తి తిక్కారెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చేన్నబసప్ప దేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి కోట్రేష్ గౌడ్, రమేష్ గౌడ్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పు సుల్తాన్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి, శివప్ప గౌడ్, డాక్టర్ రాజానంద్, పొదల కుంట సర్పంచ్ రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నగరిని మింగిన అనకొండ రోజా

- ఓటమి భయంతోనే రోజాతో నోటికొచ్చినట్లు మాట్లాడిస్తున్న జగన్‌రెడ్డి
- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): కాకాని నగర్ నందు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మంత్రి రోజా నారా భువనేశ్వరమ్మ పై చేసిన అనుచిత వ్యాఖలను ఖండిస్తూ తన కార్యాలయంలో మాట్లాడుతూ."పవిత్ర మైన తిరుమల కొండపై" రాజకీయ విమర్శలు చేయకూడదనే కనీస జ్ఞానం లేని మంత్రి రోజాని ఏమనాలి? న్యాయం కావాలంటే సీబీఐని అడగాలని భువనేశ్వరిని ఉద్దేశించి మంత్రి రోజా మాట్లాడట ంపై తంగిరాల సౌమ్య తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా భువనేశ్వరిని విమర్శించే స్థాయి గాని హక్కు గాని రోజాకు లేదు. గతంలో బండారు సత్యనారాయణ రోజాపై చేసిన వ్యాఖ్యలకు వైసీపీలోని మహిళా ఎమ్మెల్యేలు, మంత్రులే ఎవరు స్పందించినటువంటి దౌర్భాగ్య పరిస్థితి అందరికీ విధితమే. మంత్రి రోజాను చూసి యావత్ మహిళా లోకం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి. రోజా నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఎవరు ఊరుకోరు. రోడ్లపైనే ప్రజలు నీకు తగిన బుద్ధి చెప్తారు. టీడీపీ, జనసేన పార్టీల పొత్తు జీర్ణించుకోలేని జగన్ రెడ్డి రోజాతో మిత్రపక్షాల పార్టీలను దూషించేలా మాట్లాడించడం నిజంగా సిగ్గుచేటు. "ఒకానొక దశలో చెక్ బౌన్స్ కేసుల్లో" ఇరుక్కున్న మీరు ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపా దించారో సీబీఐ విచారణ కోరే దమ్ము మీకుందా? 16 కార్లు, నాలుగు పెట్రోల్ బంకులు, ఎసైన్డ్ భూముల్లో కమీషన్లు.. ఇలా రోజా, ఆమె సోదరులు అన కొండల్లా నగరిని దోచేస్తున్నారు ఇది జగమె రిగిన సత్యం. ప్రజాక్షేత్రంలో వైసీపీ పార్టీ గ్రాఫ్ పడిపో యింది. రానున్న ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో వైసిపి పార్టీని రాష్ట్ర ప్రజానీకం బంగాళాఖాతంలో కలప నుంది.. సైకో జగన్ రెడ్డిని ఈ రాష్ట్రం నుంచి తరిమి కొట్టడానికి రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారు. న్యాయం గెలవాలి. ధర్మపో రాటంలో అంతిమ విజయం న్యాయానిదే. నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు.

## విచక్షణా జ్ఞానం కోల్పోయి మాట్లాడుతున్న వైసీపీ నాయకులు : గన్నే



విజయవాడ (చైతన్యరథం): తన భర్త చంద్రబాబు అరెస్టుతో కలత చెంది అకాల మృతి చెందిన కుటుంబాలను నారా భువనేశ్వరి పరామర్శిస్తే వైసీపీ నేతలు విచక్షణా జ్ఞానం మరచి మాట్లాడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏనాడూ రాజకీయాల్లో లేని వ్యక్తి భువనేశ్వరి, తన తండ్రి పేరుతో ఎన్టీఆర్ ట్రస్ట్ నడుపుతూ తెలుగు వారికి సేవా కార్యక్రమాలు నడుపుతున్న వ్యక్తి. మహిళా పారిశ్రామిక వేత్తగా ఉపాధిని, ప్రేరణను ఇచ్చే మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి భువనేశ్వరి అన్నారు. సొంత నియోజకవర్గానికి ఒక్క అభివృద్ధి పనులు నిధులు సాధించు కోలేని చవటలు, ప్రజలకు మొఖం చూపించలేక మీడియా ముందు ఇష్టం వచ్చినట్లు వాగుతున్నారు. అక్రమ కేసులు పెట్టినా, వేధింపులకు గురిచేసినా, దాడులు చేసినా ఇప్పటి వరకు టీడీపీ కార్యకర్తలు భరించారు. మరోసారి ఎన్టీఆర్ కుమార్తె, మా నాయకుడి భార్య భువనేశ్వరమ్మ పై ఇష్టంవచ్చినట్టు మాట్లాడితే తిరగబడి బుద్ధి చెబుతాం. జగన్ మోహన్ రెడ్డి.. నీ పైశాచిక చర్యలు ఇక్కడితో ఆపేయ్, రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న యాత్ర పై గానీ, భువనేశ్వరిపై అదుపు తప్పి మాట్లాడితే తర్వాత జరిగే పరిణామాలకు నువ్వే భాధ్యత వహించాల్సి వస్తుంది.

# రాజకీయాల నుండి సుశీల్ కుమార్ షిండే రిటైర్‌మెంట్

ముంబై : కేంద్ర మాజీ హెూంమంత్రి, కాంగ్రెస్ నేత సుశీల్ కుమార్ షిండే క్రియాశీల రాజకీయాల నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. ఓ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. షిండే తన కుమార్తె పేరును ముందుకు తెస్తూ, "నా కుమార్తె (పరిణీతి షిండే) 2024 ఎన్నికల్లో పోటీ చేస్తుంది. నాకు అవసరమైన చోట నేను హాజరవుతాను." పరిణీతి షిండే షోలాపూర్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. మాజీ కేంద్ర మంత్రి షోలాపూర్ స్థానం నుండి మూడు సార్లు ఎంపీగా ఉన్నారు. షిండే మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అలాగే 2012లో కేంద్ర హెూం మంత్రి మరియు మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో ఇంధన శాఖ మంత్రిగా పని చేశారు.



**రాజకీయ ప్రయాణం**

1971లో షిండే కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా చేరారు. అతను 1974, 1980, 1985, 1990, 1992లో మహారాష్ట్ర రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో గెలిచాడు. షిండే జులై 1992 నుండి మార్చి 1998 వరకు మహారాష్ట్ర నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1999లో, ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో కాంగ్రెస్ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీకి ప్రచార నిర్వాహకుడిగా వ్యవహరించారు. 2002లో, షిండే భారత ఉపాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అభ్యర్థి భైరాన్ సింగ్ షెకావత్‌పై పోటీ చేసి ఓడిపోయారు. అతను 2003 నుండి 2004 వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశాడు. తమిళనాడు గవర్నర్‌గా మారిన సుర్జిత్ సింగ్ బర్నాలా స్థానంలో 30 అక్టోబర్ 2004న ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమి తులయ్యారు. అతను జనవరి 2006న కార్యాలయం నుండి నిష్క్రమిం చాడు. 2006 నుంచి 2012 వరకు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసిన షిండే, తర్వాత 2012లో హెూం మంత్రిగా నియమితులయ్యారు.

## రాజస్థాన్‌లో దారుణం..

## తమ్ముడుని 8 సార్లు ట్రాక్టర్‌తో తొక్కించిన అన్న దామోదర్

రాజస్థాన్ : రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లో భూమి విషయంలో రెండు కుటుంబాలు ఘర్షణ పడడంతో ఒక వ్యక్తిని అతని సోదరుడు ట్రాక్టర్‌తో తొక్కించి దారుణంగా చంపినట్లు పోలీసులు తెలిపారు. చనిపోయే వరకు తన సోదరుడు నిర్పత్‌పై నిందితుడు దామోదర్ ఎనిమిది సార్లు ట్రాక్టర్‌ను ముందుకు వెనుకకు నడిపాడని పోలీసులు వెల్లడించారు.

భరత్‌పూర్‌లోని కొంత భూమిపై బహదూర్ సింగ్ మరియు అథర్ సింగ్ కుటుంబాలు మధ్య చాలా కాలంగా విభేదాలు ఉన్నాయి. బుధవారం ఉదయాన బహదూర్ సింగ్ కుటుంబం ట్రాక్టర్‌పై వివాదాస్పద ప్లాట్‌కు చేరుకున్నారు. కాసేపటి తర్వాత అథర్ సింగ్ కుటుంబం వచ్చింది.

ఇరు కుటుంబాలు మధ్య వాదన ఘర్షణకు దారి తీసి ఒకరిపై ఒకరు కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన జరిగేటప్పుడు తుపాకీ శబ్దాలు కూడా వినిపించాయని చుట్టు ప్రక్కల వారు తెలిపారు. ఘర్షణ సమయంలో, అథర్ సింగ్ కుమారులలో ఒకరైన నిర్పత్ నేలపై పడిపోయినప్పుడు, అతని సోదరుడు దామోదర్, నిర్పత్ చనిపోయే వరకు ట్రాక్టర్‌తో ఎనిమిది సార్లు అతనిని తొక్కించి దారుణంగా చంపాడు. కుటుంబ సభ్యులు ఆపటానికి ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది.



ఈ ఘర్షణల్లో దాదాపు 10 మంది గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని నిందుతుడు దామోదర్‌ను అరెస్ట్ చేసి మరో నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ల్యాప్ టాప్ చురానే వాలా పకడ్ గయా

పూణే : పూణే, పింప్రి-చించ్‌వాడ్ నగరం మరియు పూణే గ్రామీణ ప్రాంతాల్లోని కళాశాల హాస్టల్లో ఉంటున్న విద్యార్థుల ల్యాప్‌టాప్‌లను దొంగిలించిన వ్యక్తిని పోలీసులు నేడు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి మొత్తం రూ.10,80,000 విలువైన 27 ల్యాప్‌టాప్‌లు, ఒక టాబ్లెట్, ఒక మొబైల్ హ్యాండ్‌సెట్ లను స్వాధీనం చేసుకున్నారు. నిందుతుడు జలగావ్ జిల్లా నంద్రా గ్రామానికి చెందిన నీలేష్ ప్రఫుల్‌చంద్ కర్నావత్(39)గా పోలీసులు గుర్తించారు. "రైసోని కాలేజీ ప్రధాన ద్వారం దగ్గర నీలి చొక్కా, నలుపు ప్యాంటు ధరించిన వ్యక్తి అనుమానాస్పదంగా నిలబడి ఉన్నట్లు మాకు సమాచారం అందింది. పక్కా సమాచారం మేరకు కర్నావత్‌ను రైసోని కాలేజీ వద్ద అరెస్టు చేశాము.




కాలేజీ హాస్టళ్లలోని గదుల తలుపులు తెరిచి ఉండడంతో ల్యాప్‌టాప్‌లను దొంగిలించినట్లు అతడు అంగీకరించాడు" అని లోనికండ్ పోలీస్ స్టేషన్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ విశ్వజీత్ కైంగడే సోమవారం మీడియాకు తెలిపారు.

## పాఠ్యపుస్తకాల్లో ఇండియా పేరు తొలగింపు..

### - ఎన్సీఈఆర్టీ సంచలన నిర్ణయం




ఢిల్లీ: నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై పుస్తకాల్లో ఇండియా అనే పేరు వాడవద్దని ప్యానెల్ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇండియా స్థానంలో భారత్ అనే పేరు మాత్రమే వాడాలని మార్గదర్శకాలు జారీ చేసింది. రాజ్యాం గంలోని ఆర్టికల్ ప్రకారం.. ఇండియా అంటే భారత్ యూనియన్ అని నిర్వచించింది. ఎన్సీఈఆర్టీ ప్యానెల్ చేసిన ప్రతిపాదనను సభ్యులు ఆమోదించడంతో ఇకపై పుస్తకాల్లో ఇండియా అనే పేరు మాయం కానుంది. ప్యానెల్ సభ్యుల్లో ఒకరైన ఇస్సాక్ మాట్లాడుతూ.. కొత్త పుస్తకాల్లో పేర్లు మార్చాలని గతంలోనే ప్రతిపాదన ఉండిందని.. ఇప్పుడు ఆమోదం తెలపడంతో ప్రతిపాదన అమల్లోకి రానున్నట్లు చెప్పారు. అయితే ప్రతిపక్ష కూటమికి ఇండియా అనే పేరు పెట్టి నప్పటి నుంచి దేశంలోని చాలా ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇండియా అనే పేరు వాడట్లేదు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ 20 విందు అహ్వాన పత్రికలో కూడా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పేరుకు బదులు భారత రాష్ట్రపతి అని ఉండటంతో వివాదానికి దారి తీసింది. సెప్టెంబర్ లో ఢిల్లీలోని ప్రగతి మైదాన్ లో జరిగిన జీ 20 లీడర్స్ సమ్మిట్ లో ప్రధాని మోదీ ప్రసంగిస్తున్నప్పుడు టేబుల్ పై భారత్ నేమ్ ప్లేట్ ని ప్రదర్శించారు. ఇలా చాలా ప్రాంతాల్లో పేరు మార్పు ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తున్న కాంగ్రెస్, తమ కూటమిని చూసి మోదీ భయపడుతున్నారని ఎద్దేవా చేసింది. తాజాగా ఎన్సీఈఆర్టీ పుస్తకాల్లో సైతం పేర్లు మార్చడంపై ఇండియా కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇండియా పదాన్ని తొలగించడమే కాకుండా.. హిందూ ధర్మం సాధించిన విజయాలు హైలెట్ చేయాలని సిఫారసు చేయడం మరింత వివాదానికి దారి తీసింది. పుస్తకాల్లో ఓల్డ్ హిస్టరీకి బదులు.. క్లాసికల్ చరిత్ర ప్రవేశపెట్టాలని కమిటీ సిఫారుసు చేసింది. బ్రిటిష్ వారి మరకల్ని శాశ్వతంగా దూరం చేయడానికే పేర్లు మారుస్తున్నట్లు ఇస్సాక్ తెలిపారు. అన్ని పాఠ్యాంశాల్లో భారతీయ నాలెడ్జ్ సిస్టమ్ ప్రవేశపెట్టాలని కూడా కమిటీ సిఫారసు చేసింది. అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష ఇండియా కూటములకు తాజా ఘటన మరో రాజకీయ అస్త్రం అయింది

## సుప్రీంకోర్టు తీర్పుతో పోస్టల్ ఉద్యోగం పొందిన వ్యక్తి

లక్నో: ఒక వ్యక్తి నిరీక్షణ ఫలించింది. సుప్రీంకోర్టు తీర్పుతో 28 ఏళ్ల తర్వాత పోస్టల్ శాఖలో ఉద్యోగం లభించింది. ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. 1995లో అంకుర్ గుప్తా పోస్టల్ అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తు చేశాడు. ప్రీ ఇండక్షన్ ట్రెనింగ్‌కు ఎంపికైన తర్వాత వృత్తి విద్య ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. అయితే ఈ కారణంతో మెరిట్ జాబితా నుంచి అతడ్ని మినహాయించారు. దీంతో ఇతర అభ్యర్థులతో కలిసి అంకుర్ గుప్తా సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించాడు. 1999లో అనుకూలంగా తీర్పువచ్చింది.

కాగా, ట్రిబ్యునల్ ఆదేశాలను పోస్టల్ డిపార్ట్‌మెంట్ సవాల్ చేసింది. 2000లో అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించింది. అయితే క్యాట్ ఉత్తర్వును సమర్థించిన హైకోర్టు 2017లో ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. అలాగే పోస్టల్ శాఖ దాఖలు చేసిన రివ్యూ పిటిషన్ కూడా 2021లో డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో పోస్టల్ శాఖ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులు త్రివేది, దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. టెస్ట్, ఇంటర్వ్యూ వంటి వాటి ద్వారా ఎంపిన చేసిన అంకుర్ గుప్తాను ప్రీ ఇండక్షన్ ట్రెనింగ్‌కు పంపిన తర్వాత మెరిట్ జాబితాలో చేర్చకపోవడాన్ని తప్పుపట్టింది. ఆ అభ్యర్థి వివక్షకు గురైనట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో నెలలోపు పోస్టల్ అసిస్టెంట్ పోస్ట్‌లో నియమించాలని ఆదేశించింది. ఆ పోస్ట్ ఖాళీగా లేకపోతే, సూపర్‌న్యూమరీ పోస్ట్‌ను సృష్టించాలని తీర్పు ఇచ్చింది. అయితే ప్రొబెషనరీ కాలంలో అతడి పనితీరు సంతృప్తిగా ఉంటే సర్వీస్‌ను ధృవీకరించాలని లేని పక్షంలో చట్టానికి అనుగుణంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు సూచించింది. అలాగే ఆ అభ్యర్థి ఇంత కాలం పని చేయనందుకు జీతం లేదా ఎలాంటి బకాయిలు లేదా సీనియార్టీని పొందలేడని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.



## చెన్నై రాజ్ భవన్ ఎదుట పెట్రోల్ బాంబు పేలుడు కలకలం

చెన్నై: తమిళ్ నాడు గవర్నర్ నివాసం ఎదుట ఓ గుర్తు తెలియని వ్యక్తి పెట్రోల్ తో నిండిన బాటిల్ కి నిప్పంటించి రాజ్ భవన్ గేటు మీదకు విసిరాడు. ఈ ఘటనలో బారికేడ్లు, మొక్కలు దెబ్బతిన్నాయి. పెట్రోల్ బాంబు విసిరిన ఆ వ్యక్తిని అధికారులు తక్షణమే కస్టడీలోకి తీసుకున్నారు. కాగా గురువారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెన్నై పర్యటనకు రానుండగా తాజా పరిణామాలు రాజకీయ విమర్శలకు పులుముకున్నాయి. "నేరస్థులు వీధుల్లోకి వచ్చారు" అని తమిళనాడు బిజెపి చీఫ్ కె అన్నామలై ఎంకె స్టాలిన్ ప్రభుత్వాన్ని అరోపించారు. ఈ ఘటనపై అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రేమ్ ఆనంద్ సిన్హా మాట్లాడుతూ.. రాజ్ భవన్ ఉన్న సర్దార్ పటేల్ రోడ్డుపై ఓ వ్యక్తి పెట్రోల్ నింపిన బాటిల్‌ని వెలిగించి విసిరేందుకు ప్రయత్నించాడు. రాజ్‌భవన్ గేట్ వద్ద ఉన్న బారికేడ్ దగ్గర ఓ బాటిల్ పడినప్పటికీ ఎలాంటి నష్టం వాటిల్లలేదని, నిందుటుడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నామని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాకి తెలిపారు.



# ఇద్దరు భారతీయ అమెరికన్లకు అత్యున్నత పురస్కారాలు





వాషింగ్టన్: ఇద్దరు భారతీయ సంతతికి చెందిన అమెరికన్ శాస్త్రవేత్తలు అశోక్ గాడ్గిల్ (72), సుబ్ర సురేష్(67)లకు అమెరికా అధ్య క్షుడు జో బైడెన్ మంగళవారం నాడు వైట్ హౌస్ లో నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్‌ను అందించారు. ఇది సాంకేతిక రంగానికి అత్యున్నత గౌరవం. విశేషమైన వైద్య ఆవిష్క రణల కోసం యునైటెడ్ స్టేట్స్‌లో సాధించిన ఘనతకు ఇచ్చే అవార్డు. ఈ కార్యక్రమంలో సత్కరించబడిన శాస్త్రవేత్తలు ప్రాణాలను రక్షించే వైద్య చికిత్సలను ప్రారంభించడం, ఓపియాయిడ్ మహమ్మారిపై పోరాడడంలో సహాయపడటం, ఆహార భద్రతను మెరుగుపరచడం, ప్రాప్యతను మెరుగుపరచడంతో పాటు మరెన్నో కనుగొన్నారు. పలువురు ఇతర అమెరికన్ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఆవిష్కర్తలను కూడా అవార్డుల కార్యక్రమంలో సత్కరించారు.

ముంబైలో జన్మించిన 72 ఏళ్ల గాడ్గిల్ ప్రస్తుతం బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాల యంలో ప్రొఫెసర్గా, లారెన్స్ బర్కిలీ నేషనల్ లాబొరేటరీ సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేస్తు న్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో స్వచ్ఛ మైన నీరు, శక్తి సామర్థ్యం, పారిశుద్ధ్యానికి ప్రాప్యతను మెరుగుపరచడానికి సరసమైన, సమ ర్థవంతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంపై ఆయన పని చేశారు. గాడ్గిల్ ముంబై విశ్వవిద్యాలయం నుండి భౌతిక శాస్త్రంలో పట్టభ ద్రుడయ్యాడు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్పూర్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ పూర్తి చేశాడు. ఇంకా, అతను బర్కిలీలోని కాలి ఫోర్నియా విశ్వవిద్యాలయం నుండి భౌతిక శాస్త్రంలో పిహెచ్‌డి పొందాడు.

67 ఏళ్ల సుబ్ర సురేష్, ముంబైలో జన్మించిన అమెరికన్ బయో ఇంజనీర్, మెటీరియల్ సైంటిస్ట్, విద్యావేత్త, ఎమెరిటస్ ప్రొఫెసర్, మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మాజీ డీన్. అతని పరిశోధన ఇంజనీరింగ్, ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాలపై దృష్టి పెట్టింది. అతను MITలోని ఐదు పాఠశాలల్లో దేనికైనా నాయకత్వం వహించిన మొదటి ఆసియాలో జన్మించిన ప్రొఫెసర్. 1956లో భారతదేశంలో జన్మించిన సురేష్ తమిళనాడులో ని కాంచీపురంలోని ఉన్నత పాఠశాలలో చదివా డు. సురేష్ మద్రాస్లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ డిగ్రీ పూర్తి చేశారు. తరువాత, అతను అయోవా స్టేట్ యూ నివర్శిటీ నుండి మెకానికల్ ఇంజనీరింగ్ మాస్టర్స్ డిగ్రీని, కేంబ్రిడ్జ్‌లోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి మెకానికల్ ఇంజనీరింగ్లో పిహెచ్డిని పొందాడు. సురేశ్ 1983లో బ్రౌన్ యూనివర్శిటీలో అధ్యాపకుడిగా చేరి, ఇంజనీ రింగ్ ఫ్యాకల్టీలో అతి పిన్న వయస్కుడైనా సభ్యు డిగా చేరాడు. నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ... వారి అత్యుత్తమ సేవలకు ప్రత్యేక గుర్తింపు పొం దేందుకు అర్హులైన వ్యక్తులకు ఇవ్వబడుతుందని వైట్ హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది.

# మరో ఇద్దరు మంత్రులపై చైనా వేటు..



మరో ఇద్దరు మంత్రులపై చైనాలోని జిన్‌పింగ్ సర్కారు వేటువేసింది. ఈ సారి ఆర్థిక, శాస్త్రసాంకేతిక శాఖల మంత్రులను సాగనంపింది. ఇప్పటికే రక్షణ మంత్రిని తొలగించిన డ్రాగన్ ప్రభుత్వం.. తాజా మరో ఇద్దరు మంత్రులపై వేటువేసింది. రెండు నెలలుగా కనిపించకుండా పోయిన రక్షణ మంత్రి లీ షాంగ్ఫూను ప్రభుత్వం ఆ పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. తాజాగా ఆర్థిక మంత్రి లియు కున్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి వాంగ్ జిగాంగ్‌లను తొలగించింది. వారి స్థానంలో ఆర్థిక మంత్రిగా లాన్ ఫొఆన్, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రిగా యిన్ హెజున్‌ను నియమించింది. అయితే వారి తొలగింపునకు గల కారణాలు ఏంటనే విషయం వెల్లడించలేదు.

సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రిగా 2012, జూలై వాంగ్ నియమితులయ్యారు. అనంతరం 2018లో క్యాబినెట్ మంత్రి హోదా పొందారు. కాగా, గత మార్చి నెలలో రక్షణ శాఖ మంత్రిగా నియమితులైన లీ షాంగ్ఫూను ప్రభుత్వం తొలగించింది. ఆగస్టు 29న ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఆ తర్వాత బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు. గతంలో ఇదే విధంగా అదృశ్యమైన విదేశాంగ మంత్రి కిన్ గాంగ్‌ను జూలైలో ఆ పదవి నుంచి తొలగించారు. వీరిద్దరి తొలగింపునకు కారణాలను వెల్లడించలేదు. జిన్‌పింగ్ అధికారాన్ని వీరిద్దరూ ప్రశ్నించినట్లు తెలుస్తున్నట్లు తెలుస్తున్నది.

# భారత్ సహా ఏడు దేశాల పర్యాటకులకు శుభవార్త చెప్పిన శ్రీలంక!



పర్యాటకులకు శ్రీలంక శుభవార్త చెప్పింది. భారత్ సహా ఏడు దేశాల పౌరులకు గుడ్‌న్యూస్ చెప్పింది. వీసా లేకుండానే శ్రీలంకలోని పర్యాటక ప్రదేశాలను చుట్టేయొచ్చు.శ్రీలంకలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆ ఏడు దేశాలకు అనుమతి ఇచ్చింది. భారత్, చైనా, రష్యా, మలేషియా, జపాన్, ఇండోనేషియా, థాయ్‌లాండ్ దేశాల పర్యాటకులు ఇకపై ఉచిత వీసాతో శ్రీలంకలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు. ఈ మేరకు శ్రీలంక కేబినెట్ ఆమోదం తెలిపింది.

శ్రీలంక విదేశాంగ మంత్రి అలీ సబ్రీ ఈ విషయాన్ని వెల్లడించారు. పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేది వరకూ ఈ ప్రాజెక్ట్ కొనసాగుతుందని ట్విట్టర్ ద్వారా ఆయన తెలిపారు. శ్రీలంకకు పర్యాటక రంగమే ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. దేశ జీడీపీలో 10 శాతం పర్యాటక రంగానిదే కావడంతో ఈమేరకు కీలక నిర్ణయం తీసుకుంది. కరోనాకు ముందు శ్రీలంక పర్యాటక ఆదాయం 360కోట్ల డాలర్లు ఉండగా, ప్రస్తుతం 60కోట్ల డాలర్ల దిగువకు చేరింది. ప్రస్తుతం సంక్షోభంతో శ్రీలంక కుదేలైంది. అందుకే పర్యాటక రంగం ద్వారా ఆర్థిక బలాన్ని పొందేందుకు శ్రీలంక ప్రయత్నిస్తోంది. ఇక్కడికి వచ్చే పర్యాటకుల్లో 30 శాతం మంది రష్యా, ఉక్రెయిన్, పోలాండ్, బెలారస్ దేశాలకు చెందిన వారు కావడం విశేషం. 2023 ఆఖరిలోపు 20 లక్షల మందిని ఆకర్షించాలనే లక్ష్యంతో శ్రీలంక ఫ్రీ వీసా పాలసీని ప్రవేశపెట్టింది.

# పాలస్తీనా అణిచివేతపై యూఎన్ చీఫ్ వ్యాఖ్యలపై దుమారం..

## రాజీనామా చేయాలని ఇజ్రాయెల్ డిమాండ్



ఇజ్రాయెల్-హమాస్ దాడులు భీకరంగా సాగుతున్నాయి. అటు ఇజ్రాయెల్?లో ఇటు గాజాలో వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గాజాలో కేవలం 48 గంటల్లో 200కు పైగా మంది మృతి చెందారంటే అక్కడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఐరాస చీఫ్ స్పందిస్తూ ఇరు దేశాల యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనాను 56 ఏళ్లుగా ఇజ్రాయెల్ అణచివేస్తోందంటూ యూఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దుమారం రేపుతున్నాయి.

ఇజ్రాయెల్ చేసే సెటిల్‌మెంట్లు, హింసతో పాలస్తీనీయులు తమ సొంత భూమిని కోల్పోయారని ఐరాస చీఫ్ వ్యాఖ్యానించారు. పాలస్తీనా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని.. ఇళ్లు లేక నిరాశ్రయులయ్యారనీ తమ సమస్యకు రాజకీయ పరిష్కారం దొరుకుతుందన్న ఆశ.. పాలస్తీనా ప్రజల్లో సన్నగిల్లిందని అన్నారు. హమాస్ దాడుల పేరిట పాలస్తీనీయులను శిక్షించడం సరైనది కాదని.. 2 దేశాల ఏర్పాటే సరైన పరిష్కారమని గుటెరస్ స్పష్టం చేశారు. ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ తీవ్రంగా స్పందించింది. ఐరాస చీఫ్‌గా గుటెరస్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. హమాస్ చేసిన సామూహిక హత్యలపై కనికరం చూపే వ్యక్తి ఐరాస సెక్రటరీజనరల్‌గా ఉండేందుకు అర్హుడు కాదని ఇజ్రాయెల్ రాయబారి గిలాడ్ ఎర్డాన్ అన్నారు.

# గాజాకు భారత్ సాయం



ఇజ్రాయెల్ దాడులతో అతలాకుతలమైన గాజాకు భారత్ 35 టన్నుల ఆహార పదార్థాలు, వైద్య పరికరాలను అందించింది. గాజాలో పెరుగుతున్న మానవతా సంక్షోభం మధ్య, భారతదేశం పాలస్తీనా ప్రజల కోసం మందులు, వైద్య పరికరాలతో సహా 38 టన్నులకు పైగా సహాయక సామగ్రిని పంపింది. ఈజిప్టులోని ఎల్-అరిష్ విమానాశ్రయానికి భారత వైమానిక దళానికి చెందిన C-17 రవాణా విమానంలో సరుకులను పంపారు. అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత, ఇజ్రాయెల్ గాజాపై బాంబు దాడులు కొనసాగించింది. ఈ నేపథ్యంలో గాజాలో భారీ ప్రాణ నష్టం జరిగింది. ఈ దాడుల్లో వందలాది మంది పౌరులు మృతి చెందగా, గాజాలోని అల్ హలీ ఆస్పత్రిలో విషాద వాతావరణం నెలకొంది. భారతదేశం తరపున, మేము బాధిత కుటుంబాలకు మా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము, బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని అన్నారు.

# రూ.11 వేలకోట్ల డ్రగ్స్ పట్టివేత..



అగ్రరాజ్యం అమెరికాలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. 3,312 కిలోల కొకైన్ సీజ్ చేశారు. దీని విలువ రూ.11,623 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. రైస్ ట్రాన్స్‌పోర్టింగ్ పేరుతో డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నారని పోలీసులు గుర్తించారు. బియ్యం సంచుల్లో కొకైన్‌ను తరలిస్తుండగా పరాగ్వే పోలీసులు పట్టుకుని స్వాధీనం చేశారు. దక్షిణ అమెరికా నుంచి యూరప్‌కు కొకైన్ తరలిస్తుండగా వీటిని పోలీసులు పట్టుకున్నారు. డ్రగ్ స్మగ్లర్లపై కేసులు నమోదు చేశామని అధికారులు తెలిపారు. భారీగా డ్రగ్స్ పట్టుబడటంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. సాధారణంగా కొకైన్ అంటే చిన్న ప్యాకెట్లలలో.. కిలోల ప్యాకెట్లలో సరఫరా చేసేవారు. వీరు మాత్రం ఏకంగా బియ్యం బస్తాల్లో ప్యాక్ చేసి తరలిస్తున్నారు. వీటిని ఎవరు చూసినా రైస్ బ్యాగ్స్ అనుకుని వదిలేస్తారని భావించి ఉంటారు.

# కెనడాలో కాల్పులు.. ఐదుగురు మృతి

కెనడాలో ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురిపై కాల్పులు జరిగాయి. నార్త్ అంటారియో ప్రాంతంలో నిన్న రాత్రి 10 గంటలకు నగరాన్ని కుదిపేసిన కాల్పులు జరిగాయి. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో ఇరుగుపొరుగు ఇళ్లలో ఈ ఘటన జరిగింది. ఈ దాడిలో 6, 7 మరియు 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు మరియు 41 ఏళ్ల వ్యక్తి ఒక ఇంట్లో చనిపోయారు. మరో 44 ఏళ్ల వ్యక్తి సమీపంలోని ఇంట్లో తుపాకీతో కాల్చుకుని చనిపోయాడని పోలీసులు తెలిపారు. 10.20కి పోలీస్ స్టేషన్‌కి కాల్ వచ్చింది. సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా పక్కనే ఉన్న రెండు ఇళ్లలో ఐదుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. వారిలో ఒకరు తనను తాను కాల్చుకున్నాడు. మిగిలిన నలుగురిని హతమార్చి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఘటనపై విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.


చంద్రబాబు అరెస్ట్ తో గుండెలు
ఆగిన కుటుంబాలకు పరామర్శ
జనంలోకి భువనమ్మ
25న చంద్రగిరిలో సమావేశంలో పాల్గొంటారు.
26న గురువారం తిరుపతిలో,
27న శుక్రవారం శ్రీకాళహస్తిలోనూ
పర్యటిస్తారు
iTDP
నిజం గెలవాలి


THINK TANK
నేంద్రగుంటలో
చిన్నబ్బ కుటుంబాన్ని పరామర్శించిన
నారా భువనేశ్వరి గారు..
బాధిత కుటుంబాలకు
రూ.3 లక్షల
చొప్పున చెక్కులు అందజేత
బాధిత కుటుంబాలకు పార్టీపరంగా
అండగా ఉంటామని భరోసా


చంద్రగిరి లో టీడీపీ కార్యకర్త ప్రవీణ్ రెడ్డి
కుటుంబ సభ్యులను పరామర్శించిన నారా భువనేశ్వరి గారు.
చంద్రబాబు గారి అక్రమ అరెస్ట్ పై
ఆవేదనతో ఈ నెల 17 వ తేదీన చనిపోయిన ప్రవీణ్ రెడ్డి
THINK TANK